అనుదినం... జనస్వరం
కుమురం భీం-ఆసిఫాబాద్
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నవతెలంగాణ 9వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
8 పేజీలు | శుక్రవారం 30 ఆగస్టు 2024 | www.navatelangana.com

పోరాటాల పురిటిగడ్డ జోడేఘాట్

- భూమి, భుక్తి కోసం తిరుగుబాటు చేసిన కుమురం భీం
- నిజాం సైనికుల కాల్పుల్లో వీర మరణం



కుమురం భీం.. నిజాం సైన్యానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి వీరమరణం పొందిన ఆదివాసీ నాయకుడు. గిరిజనుల అభ్యున్నతి కోసం 39 ఏండ్లకే మృత్యువును ముద్దాడిన మహావీరుడు. జల్, జంగల్, జమీన్ నినాదమే శ్వాసగా పోరుగడ్డపై తుపాకీ చేతబట్టిన ధీరుడు. 12 గ్రామాల ప్రజలను ఏకం చేసి నిజాం మూకలపై బందూకులతో గర్జించిన ఈ ఆదివాసీ సింహం పురిటిగడ్డ జోడేఘాట్ నుంచే తుడుం మోగించాడు.





నవతెలంగాణ-కెరమెరి

వివరాలు 4లో...







అందాలకు నెలవు ఆసిఫాబాద్

- జిల్లాలో ప్రసిద్ధిగాంచిన జలపాతాలు
- పర్యాటక కేంద్రం ఏర్పాటుకు అనువుగా కెరమెరి అడవులు



కెరమెరి ఘాట్ రోడ్డు

నవతెలంగాణ-కెరమెరి

దట్టమైన అడవులు, గలగలా పారే సెలయేళ్ళు, అమాయకపు ముఖాలతో కనిపించే అడవితల్లి బిడ్డలు... ఇలా చెప్పుకుంటూపోతే చటుకున్న గుర్తొచ్చేది కుమురం భీం అసిఫాబాద్ జిల్లాయే..! ఓ వైపు సహ్యాద్రి పర్వతాలను ఆనుకుని పరవళ్ళిత్తే కూటాల జలపాతం... మరోవైపు ఈ పర్వతాలకు దిగువన ఉండే కెరమెరి పర్వత పంక్తుల అందాలతో ఇట్టే ఆకట్టుకుంటుంది.ఆదిలాబాద్ జిల్లాను దాటగానే మొదలయ్యే సహ్యాద్రి పర్వతాలు.. పర్యాటకులను క్రింది భాగం నుంచి కొన్ని వందల అడుగుల ఎత్తుకు చేరుస్తుంటే... తిరిగి ఆ ఎత్తు నుంచి క్రిందికి దించుతాయి కెరమెరి పర్వతాలు. వీటిని ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా రూపొందించటంలో ఆనాటి నిజాం పాలకులు తీసుకున్న ప్రత్యేక చర్యలు ఎంతగానో సాయపడ్డాయి. కెరమెరి పర్వత పంక్తుల ప్రారంభంలో ఒక ఎత్తైన మంచెను నిర్మించిన నిజాం పాలకులు... దాని పైనుంచి ప్రకృతి అందాలను వీక్షించే ఏర్పాట్లను చేశారు. అప్పట్లో వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడి పర్వత అందాలను, సజీవంగా ప్రవహించే సెలయేళ్లను, కనువిందు చేసే వన్యప్రాణులను తిలకించేందుకు పర్యాటకులు వెల్లువలా తరలివచ్చేవారని చెబుతుంటారు.

ఊటీని మరిపించే సౌందర్యం

వర్షాకాలంలో కెరమెరి పర్వతాలపై నుంచి ప్రకృతిని చూస్తే.. చుట్టుప్రక్కల ప్రవహించే సెలయేళ్లు, పచ్చని అటవీ శ్రేణులు ఊటీని తలదన్నే విధంగా చక్కటి ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. గిరిజన అమరవీరుడు కుమురం భీం ప్రాణాలు అర్పించిన జోడేఘాట్ పర్వత పంక్తులు సైతం ఈ కెరమెరి పర్వతాలను ఆనుకుని ఉండటం విశేషంగా చెప్పుకోవచ్చు. వర్షాకాలంలో కెరమెరి పర్వతాలపై నుంచి ప్రకృతిని చూసినట్లయితే.. చుట్టుప్రక్కల ప్రవహించే సెలయేళ్లు, పచ్చని అటవీ శ్రేణులు ఊటీని తలదన్నే విధంగా ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. అయితే... ఈనాటి పాలకవర్గాలు సహ్యాద్రి పర్వతాలను, కెరమెరి పర్వత పంక్తులను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయటంలో అశ్రద్ధ వహిస్తున్నాయి. ఇక్కడికి వచ్చే పర్యాటకుల కోసం వసతి ఇతర సౌకర్యాలను కూడా కల్పించటంలో ప్రభుత్వం కినుక వహిస్తోంది. దీంతో ఆసిఫాబాద్ - ఉట్నూర్ రహదారి వెంట ప్రయాణించే ప్రయాణికులు మాత్రమే ఈ ప్రాంతాల అందాలను వీక్షిస్తున్నారు. గతంలో కొన్ని చలనచిత్రాలు, అనేక టీవీ సీరియళ్లను సైతం చిత్రీకరించిన ఈ పర్వత ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకున్నట్లయితే... ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా వర్ధిల్లుతాయన్న విషయంలో ఎలాంటి సందేహమూ లేదు. జోడేఘాట్ పర్వత పంక్తులతో పాటు కెరమెరి పర్వత పంక్తులను కూడా అభివృద్ధి చేసి ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా రూపొందించేందుకు ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



ఘాట్ రోడ్డు అందాలు

అసిఫాబాద్ నుండి కెరమెరి మీదుగా ఉట్నూర్ వెళ్లే మార్గంలో కెరమెరి గుట్టలు ఉన్నాయి. ఇవి కెరమెరి మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్నా కెస్లాగూడ గ్రామం నుంచి బూసిమెట్ట గ్రామం వరకు సుమారు 9కిమీ మేరకు విస్తరించి ఉండగా, 37మూల మలుపులున్నాయి. ఈ ఘాట్ రోడ్డులో ప్రయాణం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఘాట్ రోడ్డులో బస్సు మెలికలు తిరుగుతూ ముందుకు కదులుతున్న క్రమంలో జమ్ము కాశ్మీర్ లోయల్లో ప్రయాణిస్తున్న అనుభూతి చెందుతారు. 9కిమీ ప్రయాణంలో ఎంతటి వారైనా మంత్రముగ్దులు కావాల్సిందే.

జంగుబాయి పుణ్యక్షేత్రం

పచ్చని అడవి అంతర్రాష్ట్రల సరిహద్దులో గలగలపారే సెలయేరు.. కొంత భూభాగం తెలంగాణ సరిహద్దు అయితే.. మరి కొంత భూభాగం మహరాష్ట్ర సరిహద్దులోనిది ఈ జంగుబాయి సన్నిధీ. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కొటా పరందోలి బిడ్‌వార్ సమీపంలో తెలంగాణ-మహరాష్ట్ర సరిహద్దులో ఉన్న అడవిలో జంగుబాయి పుణ్యక్షేత్రం ఉంది. దేవత అనగానే మనమంతా ఓ ఆకారం అని ఊహిస్తాం.. కానీ ఇక్కడ ఆదివాసుల దేవతంటే ఒక వెలుగు అంతే.. చీకట్లను పారద్రోలే దీపాన్ని జంగూబాయి దేవత రూపంగా వీరు ఆరాధిస్తారు. దట్టమైన అడవిలో ఓ నది పక్కన ఎత్తైన కొండ మధ్యలోని గుహ లోపల కాంతులు వెదజల్లే దీపమే జంగుబాయి దేవత. ఆ దీపం ఉంచిన స్థలమే జంగూబాయి మహల్.

తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న అటవీ ప్రాంతంలో ఉంటుంది ఈ జంగూబాయి పుణ్యక్షేత్రం.



కెరమెరిలోని జంగుబాయి ఘాట్



జంగు బాయి పుణ్యక్షేత్ర వాగు

మహిళల అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నాం

- సెర్ప్ ఏపీఎం జాడి దుర్గయ్య

నవతెలంగాణ-సిర్పూర్(టి)



మండలంలో 496 మహిళా సంఘాలు, 24 గ్రామ సంఘాలున్నాయని సెర్ప్ ఏపీఎం జాడీ దుర్గయ్య అన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రవేశపెడుతున్న ప్రతి పథకాన్ని మండలంలోని ప్రతి మహిళా సంఘం సభ్యులకు లబ్ధి చేకూర్చే విధంగా తమ సిబ్బంది వారివారి క్లస్టర్లలో మహిళా సంఘం సభ్యులకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఆర్థికంగా ఎదగడానికి అంకితభవంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఇందిర మహిళా శక్తిలో భాగంగా 23 అంశాలపై మహిళలకు అవగాహన కల్పించే విధంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని వివరించారు. పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని, సామాన్య ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. నవతెలంగాణ దినపత్రిక ప్రత్యేక శీర్షిక రూపంలో ప్రచురణమవుతాయన్నారు. తొమ్మిదో వార్షికోత్సవం జరుపుకుంటున్న పత్రికకు యజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయ మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

పేద ప్రజల పక్షాన ఉంటా

- మాజీ జడ్పీటీసీ అజ్మీర రామ్‌నాయక్

నవతెలంగాణ-సిర్పూర్(టి)



ప్రజల సమస్యలే తన ఎజెండా వారి సంక్షేమం కోసం నిరంతరం వారి పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ నాయకుడు అజ్మీర రామ్‌నాయక్ అన్నారు. మండలంలో కాంగ్రెస్ అభివృద్ధి కోసం పార్టీలో చిన్న పెద్ద నాయకులను కలుపుకొని మండలంలో భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థలో కాంగ్రెస్ అధిక మెజార్టీతో గెలుపుకు సామాన్య కార్యకర్తగా పనిచేస్తానని తెలిపారు. పార్టీ ఆదేశాలను తప్పకుండా పాటిస్తానని పేర్కొన్నారు. నవతెలంగాణ దినపత్రిక సామాన్య ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వానికి వారి సమస్యలను శీర్షిక రూపంలో ప్రచురణ చేయాలన్నారు. అప్పుడే సమాచార రంగానికి విలువలు పెరుగుతాయన్నారు. నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా యజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు.

పోరాట యోధుడి పురిటిగడ్డ ఆసిఫాబాద్

- జిల్లా కావడంతో అభివృద్ధికి నాంది
- మనసు పెడితే పర్యాటకంగా అభివృద్ధి సాధ్యం
- ఎన్నికల్లో ప్రజల తీర్పు విలక్షణం



కుమురం భీం - ఆసిఫాబాద్ జిల్లా ముఖ చిత్రం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పోరాటయోధుడు కుమురం భీం పోరుసల్పిన జోడేఘాట్, ప్రకృతి రమణీయత అలరారే ప్రాంతాలు, గిరిజనుల ఆరాధ్య దైవాలు కొలువుదీరిన ప్రాంతాలు నేటి ఆసిఫాబాద్ జిల్లా సొంతం. నేటి జిల్లా కేంద్రం ఆసిఫాబాద్ ఒకప్పటి గోండుల రాజధాని. జల్, జంగల్, జమీన్ కోసం ఆదివాసులకు అండగా ఉండి నిజాం నవాబుకు ఎదురొడ్డి పోరాడిన గొప్ప వ్యక్తి కుమురం భీంకు జన్మనిచ్చిన పోరాటాల పురిటి గడ్డ. ఇది గత ఏడు దశాబ్దాల క్రితమే జిల్లా కేంద్రంగా పేరు ప్రఖ్యాతలు గాంచింది. కాలక్రమేనా ఆదిలాబాద్ కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయడంతో ఆసిఫాబాద్ ప్రశస్తి తగ్గింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2016లో నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా కుమురం భీం పేరుతో కొత్త జిల్లా ఏర్పాటు కావడంతో మరొకసారి అభివృద్ధికి బాటలు వేసుకునేందుకు తెరపైకి వచ్చింది.

ఆసిఫాబాద్ చరిత్ర

1913 నుంచి 1940 వరకు జిల్లా కేంద్రంగా కొనసాగిన ఆసిఫాబాద్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత జిల్లాల పునర్విభజనలో భాగంగా రెండోసారి కుమురం భీం-ఆసిఫాబాద్ జిల్లా పేరుతో జిల్లా కేంద్రంగా ఏర్పడింది. నిజాం కాలంలో జిల్లా కేంద్రంగా వెలుగొందిన ఆసిఫాబాద్ 1940లో జిల్లా కేంద్రం ఆదిలాబాద్‌కు తరలిపోయింది. అప్పటి నుండి జిల్లా అభివృద్ధి మందగించిపోయింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా 2016 దసరా రోజు కుమురం భీం పేరుతో 15 మండలాలు (12 పాతవి, 3 కొత్తవి)తో తన జిల్లాగా ఏర్పాటు చేశారు. దానితో పాటు అదే సంవత్సరం ఆగస్టు 2న నూతన మున్సిపాలిటీగా ఆసిఫాబాద్‌ను ప్రకటించినప్పటికీ నేటికీ అది అమలులోకి రాలేదు.

ఆదివాసుల జిల్లా జనాభా వివరాలు

2011 జనాభా లెక్కల ప్రకారం కుమురంభీం జిల్లాలో మొత్తం 5 లక్షల 20 వేల 719 మంది నివసిస్తున్నారు. వీరిలో పురుషులు 2,60,636 మంది కాగా మహిళలు 2,60,083 మంది నివసిస్తున్నారు. గ్రామీణ ప్రాంత జనాభా ఎక్కువగా ఉండి మొత్తం 4 లక్షల 33 వేల మందిపైగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. జిల్లా జనాభాలో ఎస్సీలు 83 వేల మందికి పైగా ఉండగా, ఎస్టీలు 1,33,271 మంది ఉన్నారు. జిల్లాలో అక్షరాస్యత 56.6 శాతంగా ఉంది. ఇతర జిల్లాలతో పోల్చుకుంటే ఇది కాస్త తక్కువ.

ప్రత్యేక శ్రద్ధ వహిస్తే పర్యాటకంగా అభివృద్ధి

ఆర్థికంగా ఇతర జిల్లాలతో పోలిస్తే ఆసిఫాబాద్ జిల్లా వెనుకబడి ఉంది. అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తే పర్యాటకంగా అభివృద్ధి చెంది అనేక మందికి ఉపాధి దొరికే అవకాశం ఉంటుంది. జిల్లాలో పర్యాటకంగా సందర్శించాల్సిన స్థలాలు అనేకం ఉన్నాయి. జైనూర్‌లోని మార్లవాయిలో హైమన్ డార్ఫ్ దంపతుల స్మారక స్థలం, లింగాపూర్ మండలంలోని పిట్టగూడ జలపాతం, మిట్టే జలపాతం, సిర్పూర్(యు) మండలంలోని సప్త గుండాల జలపాతం, కెరమెరి మండలంలోని జోడేఘాట్ ప్రాంతంలను అభివృద్ధి చేస్తే పర్యాటకులను మరింతగా ఆకర్షించి అక్కడి వారికి ఉపాధి దొరుకుతుంది. దీనితో పాటు తిర్యాణి మండలంలోని పంగిడి మాధర, సమతుల గుండాలు, ఉల్లిపిట్ట, లింగాపూర్‌లోని పలు జలపాతాలపై నాయకులు మనసు పెడితే మరింత అభివృద్ధి సాధ్యమవుతుంది.

జిల్లాలో పుణ్య క్షేత్రాలకు కొదవలేదు

జిల్లా ఇతర జిల్లాలతో పోల్చినప్పుడు సంస్కృతి సాంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. ఆధ్యాత్మికపరంగా తీసుకుంటే జిల్లాలో గిరిజనులకు సంబంధించిన ఆధ్యాత్మిక క్షేత్రాలు ఎక్కువగా ఉంటాయి. వీటిలో కెరమెరి మండలంలోని జంగుబాయి దేవత శంకర్‌లొద్ది, తిర్యాణి మండలంలోని అర్జున్‌లొద్ది గుహలు గిరిజనుల ఆధ్యాత్మిక క్షేత్రాలు. వీటితో పాటు వాంకిడి మండలంలోని కాకతీయుల కాలం నాటి శివాలయం, కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గాం ఆలయం, రెబ్బెన మండలంలోని గంగాపూర్‌లో గల వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రముఖ పుణ్య క్షేత్రాలుగా విలసిల్లుతున్నాయి.

పరిపాలనా పరంగా 2 డివిజన్లు

కుమురం భీం జిల్లాగా నూతన జిల్లాగా అవతరించిన తర్వాత పరిపాలన పరంగా మొత్తం 4878 చదరపు కిలోమీటర్ల గల జిల్లా విస్తీర్ణాన్ని రెండు రెవెన్యూ డివిజన్లుగా విభజించారు. ఆసిఫాబాద్ కేంద్రంగా ఒక డివిజన్, కాగజ్‌నగర్ కేంద్రంగా మరో డివిజన్ పనిచేస్తుంది. దీనిలో ఆసిఫాబాద్ డివిజన్‌కు ఆర్డీఓ పనిచేస్తుండగా, కాగజ్‌నగర్ డివిజన్‌కు సబ్ కలెక్టర్ హోదాతో ఐఏఎస్ అధికారిని ప్రభుత్వం నియమించింది. జిల్లాలో రెండు నియోజకవర్గాలు ఉన్నాయి.

పేపర్ మిల్లు ప్రారంభోత్సవంతో కొత్త కళ

కాగజ్‌నగర్ పేరు భారతదేశం మొత్తంలో ప్రతి చోట కూడా వినపడుతుంది. అంత ప్రసిద్ధి ఈ పట్టణానికి రావడం కారణం అక్కడ పేపర్ తయారు కావడమే. అయితే తెలంగాణ రాష్ట్ర కళ సాకారం కావడం బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం చకచక జరిగి పోగా పట్టణ వాసులకు మాత్రం ఈ సంతోషం ఎంతసేపు నిలబడలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిల్లు యాజమాన్యం మిల్లును నడిపించలేవంటూ మూసివేసింది. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఐదు సంవత్సరాలు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రకాల యాజమాన్యాలకు మిల్లు గురించి వివరించారు. చివరకు 2019లో తిరిగి ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభమైంది. దీనితో జిల్లాకు కొత్త కళ వచ్చిందని చెప్పవచ్చు.

జిల్లా ప్రకటనతో కొనసాగుతున్న అభివృద్ధి

ఆసిఫాబాద్ ప్రస్తుత ఎమ్మెల్యే కోవ లక్ష్మీ కృషి ఫలితంగా కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా ఆసిఫాబాద్ కేంద్రంగా కుమురం భీం జిల్లా ఏర్పాటు చేశారు. దీంతో 8 సంవత్సరాలలో జిల్లా కేంద్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. గతంలో జరిగిన అభివృద్ధితో పోల్చుకుంటే 8 సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి రెట్టింపని చెప్పవచ్చు. 8 సంవత్సరాల కాలం నుండి జిల్లా కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధితో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా కార్యాలయాల నిర్మాణంతో కొత్త కళ

జిల్లాగా అవతరించిన తర్వాత జిల్లా కేంద్రంలో రూ.50 కోట్లతో సామూహిక భవనాలతో కలెక్టరేట్ నిర్మాణం, అన్ని రకాల హంగులతో ఎస్పీ కార్యాలయం నిర్మాణంతో పాటు ఇతర అన్ని శాఖల జిల్లా కార్యాలయాల నిర్మాణాలు జరుగడంతో ఆయా ప్రాంతాల్లో కొత్త కళ వచ్చింది. దీంతో పాటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్మాణం కూడా జరిగి 365 రోజులు నియోజకవర్గంలో బాధ్యతలు చేపట్టి ప్రతి ఎమ్మెల్యే ఇక్కడి నుండి విధులు నిర్వహించాల్సి వస్తుంది. దీంతో ప్రజలకు కూడా ఎమ్మెల్యే అందుబాటులో ఉంటున్నారు.

అంతర్గత రహదారుల అభివృద్ధికి బాటలు

ప్రభుత్వం కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటులో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రాన్ని గిరిజన మున్సిపాలిటీగా రూపొందించింది. గతంతో పోల్చితే జిల్లా కేంద్రంలోని రహదారులు కొంత మెరుగవుతున్నాయి. గతంలో వేసవికాలంలో కూడా బురదతో ఉండే జిల్లా కేంద్రంలోని పలు రహదారులు డబుల్ రోడ్డులుగా మారడంతో పట్టణ ప్రజల అవస్తలు మారి అంతర్గత రహదారులు పరిస్థితి మెల్లమెల్లగా కుదురుకుంటుందని చెప్పవచ్చు.

మున్సిపాలిటీపై వీడిన ప్రతిష్టంభన

ప్రభుత్వం కొత్త మున్సిపాలిటీలలో భాగంగా ఆసిఫాబాద్ కేంద్రంగా గిరిజన మున్సిపాలిటీని ఏర్పాటు చేసింది. అయితే మున్సిపాలిటీ పరిధిలో 1/70 చట్టం అమలులో ఉండటంతో ప్రభుత్వ చేతుల్లో మున్సిపాలిటీ ఏర్పాటు లేకుండా పోయింది. దీనికి తప్పనిసరిగా రాష్ట్ర గవర్నర్ ప్రత్యేక గెజిట్ విడుదల చేయాల్సిన పరిస్థితి ఎదురైంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పడిన 62 మున్సిపాలిటీలలో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ప్రత్యేకంగా తయారైంది. ఇదే సందర్భంలో గత ప్రభుత్వం మున్సిపాలిటీలో అంతర్భాగమైన రాజంపేట ప్రత్యేక జీపీగా రూపొందిస్తూ గవర్నర్ గెజిట్ విడుదల చేసింది. అయితే మునిసిపాలిటీపై పూర్తిస్థాయి ఉత్తర్వులు విడుదల కాలేదు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువుతీరిన తర్వాత గత ఫిబ్రవరి 3న మున్సిపాలిటీగా మారుస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. మునిసిపాలిటీ కొత్త కమిషనర్‌తో పాటు వార్డు సిబ్బంది కేటాయించారు. ప్రస్తుతం వార్డుల విభజన ప్రక్రియ కొనసాగుతుంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు మున్సిపాలిటీలో జరగడానికి ఉన్న అన్ని అడ్డంకులు తొలగిపోయాయి.

నియోజకవర్గ ప్రజలు విలక్షణమైన తీర్పు

విలక్షణమైన తీర్పు ఇవ్వడంలో నియోజకవర్గ ప్రజలు మేటి అని చెప్పాలి. ఆసిఫాబాద్ నియోజకవర్గం 1952లో ఏర్పడింది. అప్పటి నుండి 2023లో జరిగిన ఎన్నికలతో కలుపుకుంటే మొత్తం 16వ ఎన్నిక. గతంలో జరిగిన ఎన్నికలను చూసుకుంటే నియోజకవర్గంలో 1952 నుండి1972 వరకు ఆసిఫాబాద్ ఎస్టీ నియోజకవర్గంగా రిజర్వ్ చేయబడింది. ఈ 5 పర్యాయములు కూడా కాంగ్రెస్ విజయం సాధించింది. అనంతరం 1978లో ఈ నియోజకవర్గాన్ని ఎస్సీ రిజర్వుగా మార్చారు. దీంతో కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న నియోజకవర్గం కాస్త టీడీపీతో కలిసి పోటీ చేయడంతో కమ్యూనిస్టుల కంచుకోటగా మారింది. 1983, 1985, 1994 ఎన్నికలలో సీపీఐ అభ్యర్థిగా గుండా మల్లేష్ విజయం సాధించాడు. అనంతరం ఉమ్మడి పోటీలో ఈ సీటు టీడీపీకి కేటాయించడంతో 1999, 2004 ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించగా 2014లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. తాజాగా 2018 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందగా, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆత్రం సక్కు 150 ఓట్ల తేడాతో బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మీపై విజయం సాధించారు. 2023లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచి ఆ పార్టీ అధికారంలోకి రాగా నియోజకవర్గంలో మాత్రం బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మి కాంగ్రెస్ అభ్యర్థిపై 20 వేలపై చిలుకు మెజారిటీతో గెలుపొంది రికార్డ్ సృష్టించింది. ఈ విధంగా నియోజకవర్గ ప్రజలు విలక్షణమైన తీర్పుకు నిదర్శనంగా నిలిచారు.


కుమురం భీం-ఆసిఫాబాద్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయం



సిర్పూర్ పేపర్ మిల్

నిజాయితీ, నిబద్ధతతే.. పునాదులుగా పయనం

ఆదిలాబాద్ : ఒకప్పుడు పత్రికలంటే జనం గొంతును వినిపించి.. పాలకుల మెడలు వంచి ప్రజాస్వామ్య, లౌకికవిలువలకు రక్షణ కవచంగా నిలిచాయి. ఆ రోజుల నుంచి గుక్కతిప్పు కోలేనంత వేగంగా, పాత్రికేయత కంటే పెట్టుబడిదే పైచేయిగా మారిన మీడియా రంగం కార్పొరేట్ల కబంధ హస్తాల్లోకి వెళ్లిపోయింది. తమ బొక్కసాల్లో మూలుగుతున్న మూటలను, పలుకుబడిని రంగంలోకి దించి ఇతర మీడియా సంస్థలను దెబ్బకొట్టే ప్రక్రియ నుంచి ప్రజలను గ్లోబల్ ప్రచార మాధ్యమాల చట్రంలో ఇరికించేలా పాత్రికేయ నిబద్ధతను మృగ్యం చేస్తున్న రోజులకు తీసుకొచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లోనే 'ప్రతి అక్షరం.. ప్రజల పక్షం' అన్న నినాదంతో 40ఏండ్లపైబడి ప్రజల గొంతుకను వినిపించిన 'ప్రజాశక్తి' వారసత్వాన్ని పునికిపుచ్చుకుని 'అనుదినం.. జనస్వరం' అంటూ స్వరాష్ట్రంలో 'నవతెలంగాణ'గా బయలుదేరి జనం గొంతుక నిలుస్తోంది. ఆర్థికంగా, అట్టడుగునున్న ప్రజల గొంతును వినిపిస్తూ నేడు 8 వసంతాలు పూర్తి చేసుకుంది.

పత్రికారంగంలో భీష్మ పితామహులైన ఎం.చలపతిరావులాంటి వారు పత్రికలను గొలుసుకట్టు వ్యాపార సంస్థల కబంధ హస్తాల నుంచి విముక్తి చేయాలని సూచించారు. అలా చేయలేకపోతే పత్రికా స్వేచ్ఛ బతికిబట్టకట్టజాలదని ఆందోళన వ్యక్తం చేస్తూ వచ్చారు. వారి మాటలు అక్షర సత్యాలు. వారి ఆశయాలకు, ఆకాంక్షలకు భిన్నమైన పరిణామాలు చోటుచేసుకున్నాయి. పత్రికాముఖంగా ప్రజలకు, దేశానికి సేవ చేయాలనే ఉదాత్త ఆశయాలకు సెలవుచీటీ ఇచ్చిన బడా పరిశ్రమాధిపతులు జర్నలిజం ముసుగులో తమ ధనార్జనకు, పదవుల సంపాదనకు, ఇతర వ్యాపారాల లాభార్జనకు మీడియా సాధనాలను ఉపయోగించడం నేటి సంస్కృతిగా మారింది. మరోవైపు మీడియా యాజమాన్యాలు తమ విధేయతలనూ రాత్రికి రాత్రి మార్చుకొంటున్న పరిస్థితులూ నెలకొన్నాయి.

ప్రజల కోణంలోనే 'నవతెలంగాణ' ప్రయాణం

కోట్లు కుమ్మరిస్తేగానీ లభించని ఆధునిక టెక్నాలజీతో మూల మూలన ఉన్న పాఠకుడిని చేరుకోవాలనే వ్యూహంతో విస్తరిస్తున్న కార్పొరేట్ మీడియా సంస్థలు తమ ముద్రణా కేంద్రాలు, పత్రికలను మోసుకెళ్లే వాహనాలు, వాటి ఖర్చుకయ్యే భారీ పెట్టుబడులు ప్రజల గొంతుకను వినిపించాలనుకునే సంస్థల పాలిట యమపాశాలయ్యాయి. నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా న్యూస్ ప్రింట్ ధరలపైనా పాలకులు టాక్స్‌లు పెంచారు. దీంతో పత్రికలు ముద్రించడానికి అవసరమైన కాగితం ధర ఎప్పుడు పెరుగుతుందో తెలియని స్థితి ఏర్పడింది. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో ప్రజలిచ్చే ఆర్థిక వనరులతోనే 'అనుదినం.. జనం స్వరం' అన్న ధ్యేయంతో 'నవతెలంగాణ' పురోగమిస్తోంది. ఎలాంటి సెన్సేషనలిజానికీ స్పేస్ ఇవ్వకుండా వార్తలను యథాతథంగా ప్రజల దృష్టితో ప్రచురిస్తూ వార్తా విశ్లేషణలు, వ్యాఖ్యానాలు అందిస్తోంది. కేవలం ప్రజలు, శ్రేయోభిలాషుల మన్ననలు, వారి ఆర్థిక తోడ్పాటుతో 'నవతెలంగాణ' ప్రస్థానం సాగిస్తోంది. కరోనా సృష్టించిన ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకునీ సంస్థ ఉద్యోగులు, సిబ్బంది త్యాగాలకోర్చి ప్రజల గొంతును కాపాడేందుకు ఒక యజ్ఞమే చేసి తనకంటూ ఓ ప్రస్థానాన్ని చాటుకుంటూ వస్తోంది.

పోరాటాల పురిటి గడ్డ జోడేఘాట్

నవతెలంగాణ-కెరమెరి

ఆసిఫాబాద్ మండలం రౌట సంకెపల్లి (ప్రస్తుతం పాతరౌట) అనే గ్రామంలో కుమురం చిన్ను, మైనూబాయి దంపతులకు 1901లో కుమురం భీం జన్మించాడు. పూజారిగా ఉండే తన పెదనాన్న కొడుకు ఎడ్ల కొండుతో కుమురంభీంకు చిన్నప్పుడే సాన్నిహిత్యం ఏర్పడింది. పోడు సాగు చేయడానికి చెట్లను కొడుతూ భీం, కొండు ఇతర ప్రాంతాలకు నెలల తరబడి వెళ్తూ ఉండేవారని అక్కడివారు చెబుతుంటారు. జోడేఘాట్‌లో నిజాం సైన్యం చేతిలో కుమురంభీంతో పాటే కొండు సైతం వీర మరణం పొందాడు.



చంద్రపూర్ రాజధానిగా పరిపాలన

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గోండులు మహారాష్ట్రలోని చంద్రపూర్ రాజధానిగా ఉన్న ఒకప్పటి గోండు రాజ్యంలో భాగంగా ఉండేవారు. ప్రకృతితో మమేకమై స్వతంత్ర జీవనం గడుపుతూ స్వయంపోషకంగా ఉండేవారు. మొదటి నిజాం నవాబు 1724లో స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకుని హైదరాబాద్‌ను రాజధానిగా చేసుకున్నారు. గోండు ప్రాంతంలో నిజాం పరిపాలన 1948 వరకు సాగింది. నిజాం హయాంలోని రెవెన్యూ చట్టాలతో ప్రభుత్వం నియమించిన రెవెన్యూ అధికారి పరిధిలోకి భూముల వ్యవహారం వెళ్లింది. స్వరాజ్య ప్రియులైన గోండులు పోడు చేసే భూమిని తమ ఆస్తిగానే పరిగణించేవారు. అయితే ఈ భూములన్నీ అటవీ, రెవెన్యూ పరిధిలోకి వెళ్లడంలో వివాదం రేగింది.

భూమి, భుక్తి కోసం తిరుగుబాటు

నిజాం అటవీ చట్టాలతో పోడు వ్యవసాయానికి ఆటంకం కలగడం ప్రారంభమైంది. మేకలు ఉన్న వారికి మేకపట్టి, అడవుల నుంచి దుంపలు తెచ్చుకునే వారికి దుంపపట్టి, అరకలు ఉన్న వారికి అరకపట్టి అనే పేర్లతో నిజాం సైనికులు గిరిజనుల నుంచి బలవంతంగా పన్నులు వసూలు చేసేవారు. వీరు పోడు చేసిన భూములను కొందరు అధికారులు, మోకాషీలు (జమీందార్లు), దేశ్‌ముఖ్‌లు, దేశ్‌పాండేలు కాజేశారు. దీంతో తరతరాలుగా వ్యవసాయం చేస్తున్న భూములను గిరిజనులు వదుకోవాల్సి వచ్చింది. చిన్నప్పుడే తండ్రి చనిపోవడంతో కుమురంభీం కెరమెరి మండలం సుర్దాపూర్‌కు వలస వెళ్లారు. అక్కడ చేతికొచ్చిన పంటను కాజేయడానికి వచ్చిన ఫారెస్ట్ అధికారి సిద్దిఖ్ భీంకు మధ్య జరిగిన ఘర్షణలో సిద్దిఖ్ మరణించాడు.



నిజాం సైనికుల కాల్పుల్లో భీం వీర మరణం

కుమురంభీం పోరాటానికి ఈ ఘటనే ఆజ్యం పోసింది. బాబేఝురి చుట్టుపక్కల 12 గ్రామాల ప్రజలను ఏకం చేసిన భీం.. 'మా గ్రామం-మా స్వరాజ్యం' (మావనాటే-మావరాజ్) అనే నినాదంతో నిజాం సైన్యంపై పోరాటం చేశాడు. అయితే నమ్మకద్రోహి కుర్దు పటేల్ అనే వ్యక్తి ఇచ్చిన సమాచారం ఆధారంగా అబ్దుల్ సత్తార్ అనే సైనికాధికారి ఆధ్వర్యంలో జరిగిన కాల్పుల్లో 27 అక్టోబర్ 1940న భీం వీరమరణం పొందారు. ఆయనతో పాటు మరో ఎనిమిది మంది యోధులు చనిపోయారు. అయితే పౌర్ణమి రోజున ఆయన వీరమరణం పొందడంతో ఆ ప్రకారం గిరిజనులు ఈ రోజునే ఆయన వర్ధంతి నిర్వహిస్తున్నారు. భీం వీర మరణం పొందిన నేల పుణ్యభూమిగా ప్రసిద్ధి చెందింది.

అభివృద్ధిపథం..సంక్షేమం ప్రధానం..!

- ప్రభుత్వాలు మారుతున్నా..ఆగని పథకాలు
- ఆరుగ్యారెంటీలతో ఒనగూరుతున్న ప్రయోజనం
- మూడు విడత రుణమాఫీతో అన్నదాతల్లో ఆనందం
- ఉమ్మడి జిల్లా సమగ్ర అభివృద్ధికి సర్కారు బాటలు

ప్రభుత్వాలు మారుతున్నా..అభివృద్ధి..సంక్షేమం మాత్రం ఆగడం లేదు. పథకాల పేర్లు మారుతున్నా..వాటి అమలు మాత్రం కొనసాగుతోంది. ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజా సంక్షేమం..అభివృద్ధి ఏజెండాగా ముందుకు సాగుతున్నాయి. గత బీఆర్ఎస్ హయాంలో వివిధ రకాల సంక్షేమ పథకాలు అమలు కాగా.. పలు రకాల అభివృద్ధి పనులను చేపట్టింది. రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం నూతన పథకాలు అమలు చేయడం ద్వారా ప్రజల సంక్షేమమే ప్రధాన ఏజెండాగా ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తోంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల్లో కొన్ని ఇప్పటికే అమలవుతుండగా.. మిగిలిన వాటిని అమలు చేసేందుకు సర్కారు సిద్ధమవుతోంది. తాజాగా మూడు విడతల్లో రైతు రుణమాఫీతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తం కాగా.. కాని వారు మాత్రం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పలు కొత్త పథకాల అమలుతో జనాల్లోనూ సంతోషం వ్యక్తమవుతోంది. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా ఉమ్మడి జిల్లాలో సాగిన సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక కథనం..

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అనగానే మొదట గుర్తుకొచ్చేది అడవులే. దట్టమైన అరణ్యం..కొండకోనల నుంచి జాలువారుతున్న జలపాతాల అందమైన దృశ్యాలతో కనువిందు చేసిన జిల్లా..అభివృద్ధి పనుల్లోనూ ముందడుగు వేస్తోంది. వెనుకబడిన జిల్లాగా పేరుగాంచిన ఉమ్మడి ఆదిలాబాద్‌లోనూ పలు అభివృద్ధి..సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం పలు అభివృద్ధి పనులను చేపట్టింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో పాటు నూతన పంచాయతీలను ఏర్పాటుచేసింది. 500జనాభా కలిగిన తండాలు, గూడేలను పంచాయతీలుగా ఏర్పాటుచేయడంతో నూతన పాలకవర్గాలు ఏర్పడ్డాయి. వీటితో పాటు గ్రామాల్లో రైతువేదికలు, డంపింగ్‌యార్డులు, ఇంటింటి చెత్తసేకరణ కోసం ట్రాక్టర్లు, నూతన పంచాయతీ భవనాల నిర్మాణం తదితర వాటితో పల్లెల్లో మౌళిక వసతులు కల్పించింది.వీటితో పాటు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, కేసీఆర్‌కిట్లు, పింఛన్లు, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో ప్రజల సంక్షేమాన్ని కాంక్షించింది. సాగునీటి ప్రాజెక్టులైన ఎల్లంపల్లితో పాటు చనక-కోర్ట బ్యారేజీ నిర్మాణాన్ని చేపట్టింది. మరికొన్ని ప్రాజెక్టుల మరమ్మతులకు నిధులు కేటాయించింది. తదనంతరం రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ సర్కారు సైతం సంక్షేమమే ప్రధాన ఏజెండాగా ముందుకు సాగుతోంది.

ఆరు గ్యారెంటీలతో ఉత్సాహం..!

కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరగానే ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే కొన్నింటిని అమలు చేస్తోంది. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా ఉమ్మడి జిల్లాలో రోజూ 1.50లక్షల మంది మహిళలకు ప్రయోజనం చేకూరుతోంది. గృహజ్యోతిలో భాగంగా 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అమలు చేయగా 3.54లక్షల మంది జీరో బిల్లుతో ప్రయోజనం పొందుతున్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించడంతో ఉమ్మడి జిల్లాలో 3.48లక్షల మందికి లబ్ధి చేకూరుతోంది. తాజాగా మొదటి విడత రుణమాఫీతో ఉమ్మ జిల్లాలో 3.90లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరగా..రెండో విడతలోనూ 1.50లక్షల వరకు రుణాలు మాఫీ చేయడంతో అదే స్థాయిలో రైతులకు మేలు చేకూరుతోంది. మూడో విడతను ఈ నెల 15లోగా పూర్తిచేసేందుకు ప్రభుత్వాలు సన్నాహాలు చేస్తోంది. పంటబీమా కింద ప్రభుత్వమే ప్రీమియం చెల్లించేందుకు ముందుకు రావడంతో ఉమ్మడి జిల్లాలో 17.30లక్షల ఎకరాలకు వర్తించనుంది. ఇక నియోజకవర్గానికి 3500చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతామని ప్రభుత్వం హామీనివ్వడంతో ఉమ్మడి జిల్లాలో తొలి విడతలో 35వేల మందికి ప్రయోజనం కలగనుంది. వీటికి బడ్జెట్‌లో నిధులు సైతం కేటాయించింది. వీటితో పాటు మూడు విడతల్లో రుణమాఫీ చేయడంతో అనేక మంది రైతులకు ప్రయోజనం చేకూరింది. ఇక యువవికాసం, రూ.4వేల చొప్పున పింఛన్లు వంటి పథకాలు అమలు చేయాల్సి ఉంది. ఇక ఇటీవలే బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలో పలు ప్రాజెక్టులకు నిధులు కేటాయించింది. వివిధ కార్పొరేషన్లకు నిధులు కేటాయించడం ద్వారా ఉపాధి నిమిత్తం బ్యాంకుల నుంచి రుణాలు పొందే అవకాశం లభిస్తుంది. వీటితో పాటు విద్యా, వైద్యం మెరుగుదలకు నిధులు కేటాయించడంతో మౌళిక వసతులు మెరుగుపడనున్నాయి. రాష్ట్రంలో తొలి దశలో ఆరు సాగునీటి ప్రాజెక్టులను అభివృద్ధి చేయనుండగా ఇందులో ఉమ్మడి జిల్లాకు చెందిన సదర్మాట్, నీల్వాయి, మత్తడివాగు, పిప్రి వంటి ప్రాజెక్టులు నాలుగు మనవే ఉండటం గమనార్హం. ఇక ప్రాణహిత, కుప్టి వంటి ప్రాజెక్టులు నిర్మించి ఉమ్మడి జిల్లాకు సాగునీటిని అందిస్తామని సీఎం భరోసా ఇవ్వడంతో వ్యవసాయం మరింత మెరుగుపడేందుకు ఆస్కారం ఏర్పడుతుంది.



గిరి సంస్కృతికి ప్రతీక దండారీ



- ఆదివాసీ గూడాల్లో వైభోపేతంగా ఉత్సవాలు
- అకాడితో మొదలై కోలబోడితో ముగింపు
- సంప్రదాయానికి ప్రత్యేక ప్రాధాన్యత

నవతెలంగాణ-దహెగాం

ఆదివాసులు తమ సంస్కృతి, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను ప్రాణపదంగా భావిస్తారు. ముఖ్యంగా దండారీ సంబురం గిరి గూడాల్లో వైభోపేతంగా జరుగుతాయి. ఆదివాసీ గూడాల్లో దండారీ ఉత్సవ సంబురాలు అకాడితో ప్రారంభమై దీపావళి తరువాత రెండు రోజులకు నిర్వహించే కోలబోడి వేడుకలతో ముగుస్తాయి. ఆదివాసీ గూడాలు డప్పు చప్పళ్లు, గజ్జెల సవ్వడులు, సిండిగి పాటలు, సంప్రదాయ నృత్యాలతో మార్మోగుతాయి. వారం రోజుల పాటు జరిగే ఉత్సవాలు ఆదివాసుల సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయి. గోండులు ఆషాడ మాసంలో అకాడ్ పేన్ దేవతకు పూజలు నిర్వహిస్తారు. ఆషాడ మాసం పౌర్ణమి రోజు దండారి పూజలు జరుపకుంటే దసరా తరువాత జరిపి ఉత్సవాలు ప్రారంభిస్తారు. దండారీలో ఆటపాటలకు ఉపయోగించే పర్రా, వెట్టి, తుడుం, డప్పు, పెప్రీ మొదలైన సంగీత పరికరాలను, నెమలి ఈకలతో తయారు చేసిన గుస్సాడీ కిరీటాలను, ఇతర వస్తు సామాగ్రిని గూడెం పటేల్ ఇంటి ఎదుట పేర్చి సంప్రదాయ రీతిలో పూజలు జరుపుతారు. దేవతల అనుగ్రహం పొందామని సంతృప్తి చెందాక గూడాల్లో గుస్సాడీ నృత్యాలు ప్రారంభిస్తారు.

దేవతారాధనే దండారీ..

దీపావళి పండుగకు ముందు నుంచి తరువాత రెండు రోజుల పాటు ఆదివాసీ గోండు గూడాల్లో దండారీ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఒక్కో ఏడాది ఒక గూడెంకు చెందిన వారు మరో గూడానికి వెళ్లి అతిథి మర్యాదలు స్వీకరించే సందర్భంలో గుస్సాడీ, చచోయి నృత్యాలు చేస్తారు. ఇలా ఒక గోండుగూడ వారు ఇతర గూడానికి వెళ్లి అక్కడ సంబురాలు నిర్వహించడాన్ని దండారీ అంటారు. గోండులు ప్రతిష్టించిన ఏత్మాసేర్ పేన్ దేవతలను ఆరాధించే క్రమంలో జరుపుకునే సంబురాలను దండారీ ఉత్సవంగా చెబుతారని గిరిజనుల పూర్వీకులు అంటుంటారు.

గుస్సాడీలు చాలా కీలకం..

దండారీ ఉత్సవాల సందర్భంగా గుస్సాడీలు ఎంతో నియమనిష్టలతో పండుగ ముగిసే వరకు ఒకే దగ్గర ఉంటారు. స్నానాలు సైతం చేయరు. నృత్యం చేసే వారు శరీరం నిండా బూడిద పూసుకుంటారు. ముఖానికి మసి రాసుకుంటారు. ప్రత్యేకమైన పేర్ల దండలు ధరిస్తారు. మెడలో రుద్రాక్షలు, అడువుల్లో దొరికే ఇతర రకాల కాయలు, గవ్వలతో దండలు మెడలో వేసుకుంటారు. కుడి చేతిలో మంత్రదండం పట్టుకుంటారు. గుస్సాడీ నృత్యం చేసే వారిని దేవతలు ఆవహిస్తారని, వారి చేతిలోని మంత్రదండంతో శరీరాన్ని తాకితే ఎలాంటి వ్యాధులైనా నయమవుతాయని గోండుల నమ్మకం. సంతానం లేని వారు గుస్సాడీలను ఇంటికి ఆహ్వానించి అతిథి భోజనాలు వడ్డిస్తే సంతానం కలుగుతుందని నమ్మకం. తలపై నెమలి ఈకల టోపీలు, కాళ్లకు గజ్జెలతో వాయిద్యాల చప్పుళ్లకు అనుగుణంగా వారు చేసే నృత్యాలు చూసి తీరాల్సిందే.

గజ్జెల సవ్వడికి నృత్యం చేయాల్సిందే..

దండారీ ఉత్సవాల్లో ప్రత్యేకంగా నృత్యమే అందరి చూపులను ఆకర్షిస్తుంది. డప్పు చప్పళ్లు, గజ్జెల సవ్వళ్లు, పాటల సిండిగి, సంప్రదాయ నృత్యాలతో మార్మోగుతాయి. దండారీ ఉత్సవం కోసం ఒక గూడెం నుంచి మరో గూడెంకు బయలుదేరుతున్న సమయంలో గూడెంలోని వారంతా క్షేమంగా ఉండాలని గ్రామ సమీపంలో గడ్డిని ముడి వేస్తారు. దీపావళికి ముందు ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలను దీపావళి తరువాత రెండు రోజులకు కోలబోడి పండుగగా నిర్వహించి ముగిస్తారు. అనంతరం గుస్సాడీలు, అలంకరణ సామాగ్రికి దిష్టితీసి వస్తు సామాగ్రిని ఒక చోటకు చేర్చి ఉయ్యాలలో పెట్టి జోల పాడుతూ గూడెం పెద్ద ఇంట్లో భద్రపరడం ద్వారా దండారీ ఉత్సవాలను ముగిస్తారు. దండారీ ఉత్సవాలకు ఇంత విశిష్టత ఉందంటే నమ్మక తప్పదు.





తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు

పీఎంపీ వైద్యులు బాపు



నవతెలంగాణ-కెరమెరి

పత్రికా రంగంలో 9వ వసంతాలు పూర్తిచేసుకున్న నవతెలంగాణ పత్రికకు పీఎంపీ వైద్యుడు బాపు హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. పత్రిక వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా నవతెలంగాణ పత్రిక పేరొందిందని తెలిపారు. నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. కార్మిక కర్షకుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ అని పేర్కొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా నవ తెలంగాణ సిబ్బందికి పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు.

రహదారుల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత

డిప్యూటీ ఈఈ అజ్మీర కృష్ణ



ఆసిఫాబాద్ : ప్రజలకు అవసరమైన అతి ముఖ్యమైన మౌలిక వసతులు రహదారులు. సంబంధాలు పెరగడంతో పాటు అభివృద్ధి ఆనవాళ్లుగా ఇవి నిలుస్తాయి. అభివృద్ధిలో వెనుకబడిన ఆసిఫాబాద్ జిల్లా లాంటి ప్రదేశంలో వీటి ప్రాధాన్యత మరింత ఉంటుందనే విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. అటువంటి రహదారులు నాణ్యత ప్రమాణాలతో కూడుకుని ఉండడంతో పాటు ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పిస్తానని చెబుతున్నారు పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ అజ్మీర కష్ణ. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రహదారుల నిర్మాణంలో నాణ్యతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రస్తుత సంవత్సరంలో పిఎంజెఎస్‌వై-4 అమల్లోకి రానుందని, దీంతో జిల్లాలోని అనేక గ్రామాలకు రహదారులు నిర్మించే అవకాశం ఉందన్నారు. 2004లో ప్రారంభమైన గ్రామీణ ప్రాంతాల అనుసంధాన ప్రక్రియ నాలుగో దశకు చేరిందన్నారు. 2015లో తీసుకున్న నివేదిక ప్రకారం అన్ని హాబిటేషన్లకు రహదారుల సౌకర్యం ఉన్నట్లు నివేదికలు తయారు చేసి పంపించారని, అయితే జనాభా సంఖ్య ఎక్కువగా అనేక హ్యాబిటేషన్లకు రహదారి కాలేదని తెలిపారు. అయితే ప్రస్తుత నాలుగో విడత ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనలో భాగంగా జనాభాను 500 నుండి 250 కి తగ్గించనున్నారని, దీంతో మరిన్ని హ్యాబిటేషన్లకు రోడ్డు సౌకర్యం కలిగే అవకాశం ఉంటుందని తెలిపారు. నాలుగో విడతలో ప్రత్యేక అప్లికేషన్ ఇవ్వనున్నారని, దీనిలో హ్యాబిటేషన్‌కు రోడ్డు ట్యాగ్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి 100 మీటర్లకు ఫొటో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దీంతో మరింత నాణ్యత పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.15 మండలాల్లో ముగ్గురు ఏఈలు మాత్రమే పనిచేస్తున్నారని, ప్రస్తుతం భర్తీ ప్రక్రియలో కొత్త ఏఈలు వస్తే పని భారం తగ్గుతుందని పేర్కొన్నారు. తన పరిధిలో పెండింగ్ రహదారులు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు.

ఉద్యమ వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

- సాయుధ పోరాటం, తెలంగాణ పోరులోనూ కీలక పాత్ర

నవతెలంగాణ-వాంకిడి

దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరగాని పోరాటం చేసిన సమరయోధుడు, ఉమ్మడి రాష్ట్రంలో అనేక పదవులు చేపట్టిన మహానీయుడు ఆచార్య కొండలక్ష్మణ్ బాపూజీ, చిన్నతనం నుంచే ఉద్యమాల వైపు ఆకర్షితుడై, అట్టడుగు వర్గాల్లో చైతన్యం కలిగించిన ఆయన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన వీరుడు, ఉద్యమానికి బాసటగా నిలిచి కొండలక్ష్మణ్ బాపూజీ పేరు వినగానే ఒకే సమయంలో నిరంకుశ వ్యతిరేకంగా నినదించిన గొంతు గుర్తుకోస్తుంది. నిజాం నిరంకుశంపై కన్నెర్రజేసిన తెలంగాణ ప్రాంత ప్రజల కోసం జెండా పట్టిన ఆయనను ఒక్క కొండలక్ష్మణ్ బాపూజీకే సాధ్యమైందన్నారు. పుట్టిన గడ్డ తెలంగాణ విముక్తి కోసం నిజాం సర్కారుతో సాయుధ పోరాటానికి దూకిన ఆయన కడవరకు ఉద్యమ బాటను వీడలేదు. సెప్టెంబర్ 2012, 21న ఆయన తుదిశ్వాస విడిచారు.

రాజీలేని పోరాటం...

ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తమయొక్క విద్యార్థి దశ నుండే కొండ లక్ష్మణ్ బాపూజీ భారతీయ జాతీయ ఉద్యమానికి ప్రభావితమయ్యారు. ముఖ్యంగా గాంధీజీతో స్ఫూర్తి పొందారు. 1938లో జరిగిన పౌర హక్కుల ఉద్యమాలతో పాటు సత్యాగ్రహంలో పాల్గొని తొలిసారిగా హైదరాబాద్‌లోని పుత్లీబోని వద్ద తొలిసారిగా అరెస్టయ్యారు. ఆ సమయంలో అప్పుడే రాజుకుంటున్న వందేమాతారం ఉద్యమానికి ఆకర్షితులై కొండ లక్ష్మణ్ బాపూజీ చురుకైన పాత్ర పోషించారు. 1940లో ఆంధ్ర మహాసభలో చేరి ప్రచారం చేశారు. ఆ సమయంలో తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్న రజాకార్ల ఉద్యమాలు మొదలు కావడంతో బహిరంగ ఉద్యమాల్లో పాల్గొనే అవకాశం ఉండేది కాదు. దీంతో ఒకవైపు జాతీయ ఉద్యమంలో పాల్గొన్నారు.

ఆయన స్వస్థలం వాంకిడి...

బాపూజీ స్వస్థలం అప్పటి హైదరాబాద్ సంస్థానంలోని ప్రస్తుత మహారాష్ట్రలోని రాజూరా గ్రామం. 1915, సెప్టెంబర్ 27న ఆయన హైదరాబాద్ జిల్లా ఆసిఫాబాద్ సమీపంలోని ఇప్పటి వాంకిడి మండలంలోని మేనత్త ఇంట్లో జన్మించారు. అమ్మకు బాపూజీ చివరి సంతానం. కొండ లక్ష్మణ్ బాపూజీకి ముగ్గురు సోదరులు, ఒక సోదరి ఉన్నారు. చిన్న తనంలోనే తల్లి మృతి చెందడంతో మేనత్త వద్దనే పెరిగాడు. ఆయన ఐదు సంవత్సరాల వయస్సులో తండ్రితో పాటు



మహారాష్ట్రలోని రాజురాకు వెళ్లారు. కొండ లక్ష్మణ్ బాపూజీ తండ్రి రాజూరాలో పోస్టుమాన్‌గా పనిచేసేవాడు. కొండ లక్ష్మణ్ బాపూజీ ప్రాథమిక విద్య వాంకిడి, ఆసిఫాబాద్‌లో గడిచింది. హైదరాబాద్‌లో న్యాయశాస్త్ర విద్యను అభ్యసించారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం ఇచ్చి వారికి అండగా నిలిచారు. వారి తరపున కేసులు వాదిస్తూ న్యాయ పోరాటం చేశారు. ఈ విధంగా నిజాం వ్యతిరేక పోరాటాల్లో భాగస్వాములు అయ్యారు. నిజాం ప్రభువులు ప్రోత్సహించిన రజాకార్ల దౌర్జన్యాలు బాహాటంగా నిరసించారు. నిజాం పాలన కబంద హస్తాల నుండి బయటపడినప్పుడే తెలంగాణకు విముక్తి అని భావించారు.

ఉద్యమంలో చురుకైన పాత్ర...

తొలి దశలోనే కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యమాల్లో చురుకైన పాత్ర 1938లో పౌర హక్కుల ఉద్యమం, 1940లో ఆంధ్ర మహాసభ ఉద్యమంలో, భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా 1942లో క్విట్ ఇండియా ఉద్యమం. 1952లో నాన్‌ముల్కి ఉద్యమం, 1969లో తెలంగాణ సాధన ఉద్యమం, 1996లో మళ్లీ దశ తెలంగాణ ఉద్యమం వంటి ఎన్నో పోరాటాల్లో పాల్గొన్నారు. 1947లో డిసెంబర్ నాలుగున నిజాం కాన్వాయిపై బాంబు వేయడం, కాసిం రజ్వీ సాగిస్తున్న దురంగతాలకు వ్యతిరేకంగా పోరాటం ఆయనకే సొంతం. క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా హాబిట్స్‌లోని బ్రిటీష్ పోస్టాఫీస్, కోటిలోని బ్రిటీష్ రెసిడెన్సిపై బాపూజీ జాతీయ జెండాను ఎగరవేయడంలో అప్పట్లో సంచలనం సృష్టించింది.

రాజకీయాల్లోనూ...

రాజకీయాల్లోనూ, ప్రజా ఉద్యమాల్లోనూ తనదైన ముద్ర వేశారు కొండ లక్ష్మణ్ బాపూజీ. 1952లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన దామోధర్ సంజీవయ్య, కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గంలో కూడా పనిచేశారు. రెండుసార్లు మంత్రిగా, ఒకసారి డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. 17 సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా బాపూజీగా కొనసాగడం విశేషం. 1969లో ఉవ్వెత్తు ఎగిసిన తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా దీక్షలు చేయడం అప్పట్లో సంచలనం సృష్టించింది. తెలంగాణ ఉద్యమం తెరపైకి వచ్చినపుడల్లా ఆయన తనవంతుగా ప్రతిస్పందించే వారు. పదవుల కన్న ఆశయ సాధన ముఖ్యంగా తన పాత్ర పోషించారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, సీనియర్ నేతగా కాంగ్రెస్ పార్టీలో తన ప్రభావాన్ని చూపగలిగిన శక్తి వంతుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ.

ముఖ్యమైన ఘనటలు...

హైదరాబాద్ సంస్థానంలో విలీనం చేయాలనే ఉద్యమం కారణంగా 13 సార్లు అరెస్టు. 1950లో హైదరాబాద్‌లో బీసీ సంఘాన్ని స్థాపించి బీసీల అభివృద్ధికై అహర్నిషలు కృషి చేశారు. 1957-60 వరకు ఉమ్మడి రాష్ట్ర క్యాబినెట్‌లో డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. 1960-62 వరకు దామోధర్ సంజీవయ్య మంత్రివర్గంలో పలు కీలక శాఖలను నిర్వహించారు. 1967 నుండి 1969 వరకు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన కాసు బ్రహ్మానంద రెడ్డి మంత్రి వర్గంలో కొండ లక్ష్మణ్ బాపూజీ కార్మిక శాఖ మంత్రిగా, సమాచార శాఖ మంత్రిగా పనిచేశారు. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కొండ లక్ష్మణ్ బాపూజీ చురుకుగా పాల్గొని తెలంగాణ కోసం ఆయన తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. అదే సమయంలో అప్పటి ప్రభుత్వం కొండ లక్ష్మణ్ బాపూజీని అరెస్టు చేసి రాజమండ్రి జైలుకు పంపించారు.

వాంకిడితో అనుబంధం...

వాంకిడి మండలంలో కొండ లక్ష్మణ్ బాపూజీకి అపారమైన అనుబంధం ఉంది. బాపూజీ తండ్రి మహారాష్ట్రలోని రాజూరాలో పనిచేస్తుండడంతో వాంకిడిలో ఉంటున్న ఆయన మేనత్త అయిన గంగమ్మ వద్దకు ఆయన తండ్రి తరచుగా రాకపోకలు చేస్తుండేవారు. వాంకిడి మండలకేంద్రంలో జన్మించిన కొండ లక్ష్మణ్ బాపూజీ తన పేరు ఉండాలని, ఈ ప్రాంతంలో తన సేవా కార్యక్రమాలు చేపట్టడం కోసం 2007లో కొండ లక్ష్మణ్ బాపూజీ యూనివర్సల్ ఫౌండేషన్ స్థాపించారు. అనేక సేవా కార్యక్రమాలు విస్తరించారు. బాపూజీ సేవా పురస్కారాల వేదికను ఏర్పాటుచేసి సేవారంగంలో రాణించిన వారికి పురస్కారాలు అందజేశారు. ఆయన తల్లిదండ్రుల పేరుపై మండల కేంద్రంలో హనుమాన్ మందిర్‌కు వెళ్లే దారిలో ముఖద్వారం ఏర్పాటు చేశారు. శివకేశవ ఆలయానికి వెళ్లే దారిలో ముఖద్వారం ఏర్పాటు చేశారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

- సిర్పూర్ ఎస్సై కమలాకర్

నవతెలంగాణ-సిర్పూర్(టి)



మండలంలో అన్ని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు సిబ్బంది ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజలు, యువతను నేరాలకు పాల్పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎస్సై కమలాకర్ అన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో గంజాయి సాగు నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎలాంటి సమస్యలు తలెత్తిన నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి నేరుగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. పోలీస్ స్టేషన్ మీకోసమే ఉందని, గ్రామాలలో ఎలాంటి అల్లర్లు జరగకుండా పోలీస్ సిబ్బందికి సహకరించాలని సూచించారు. తొమ్మిదవ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా సిబ్బంది, యజమాన్యానికి, పాత్రికేయులకు శుభాకాంక్షలు.

పత్రికలు నిర్భయంగా పనిచేయాలి

- తహసీల్దార్ శ్రీనివాస్

నవతెలంగాణ-సిర్పూర్(టి)



పత్రికలు స్వేచ్ఛాయుతంగా పనిచేసినప్పుడే వాటి విలువలు పెంపొందుతాయని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. ఏ ఒక్కరికి సొత్తుకు బానిస కాకుండాఉండాలి. ప్రజల పక్షాన నిలబడి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఫోర్త్ ఎస్టేట్‌కు ఉంది. కొన్ని పత్రికలు అలాంటి పాత్ర పోషిస్తున్నాయి. దానిలో నవతెలంగాణ పత్రిక ప్రచురమయ్యే విధంగా ముందుండాలి. 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నవతెలంగాణ పత్రికకు సిబ్బందికి పాత్రికేయ మిత్రులకు హార్ధిక శుభాకాంక్షలు. భవిష్యత్తులో పత్రిక మరిన్ని శిఖరాలతో వెలువడాలని కోరుతున్నారు.

ప్రకృతి ఒడిలో అందాల సోయగం.. మాదార జలపాతం

నవతెలంగాణ-తిర్యాణి

వర్షాకాలంలో సరదాగా గడపాలని జలపాతాల వద్దకు వెళ్లడం పరిపాటి.. జలపాతాల అందాలను తిలకించే సమయంలో ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా ప్రాణాలకే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఆనందంగా గడపాల్సిన సమయంలో చిన్న పొరపాటు కుటుంబానికి తీరని దు:ఖాన్ని మిగల్చవచ్చు ఏటా జలపాతాల వద్ద ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా ఏమరుపాటుతో మళ్లీ మళ్లీ అలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం జలపాతాల వద్ద రక్షణ చర్యలు చేపట్టకపోవడం అక్కడకు వెళ్లేవారికి ఆ ప్రదేశంపై అవగాహన లేకపోవడంతో విషాద ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. విహారం ఆనందాన్ని సంతోషాన్ని మధురస్మృతులను మిగల్చాలి కానీ కొందరి విచ్చల విడితనం, అజాగ్రత్త విషాదాన్ని నింపుతోంది. జలపాతాల వద్ద పరిస్థితి ఎక్కువగా కనిపిస్తుంది. చింతల మాదర జలపాతం వద్ద కనీస రక్షణ చర్యలు కనిపించడం లేదు. సందర్శకులు ఎక్కువగా వచ్చే ఈ జలపాతం వద్ద కనీసం డేంజర్ జోన్ బోర్డులు కూడా కనిపించడం లేదు. దట్టమైన అటవీ ప్రాంతంలో చుట్టూ పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణం చింతల మాదార జలపాతం సొంతం. రెండు గుట్టల మధ్య దాదాపు 50 అడుగుల ఎత్తు నుంచి పాల నురుగుల నీటిధార జాలువారుతుంటే పర్యాటకులు మైమర్చి పోవాల్సిందే. తిర్యాణి మండలంలోని మందగూడ గ్రామపంచాయతీ పరిధి చింతలమాదార గ్రామానికి సమీపంలో ఉండే జలపాతం గత ఐదేండ్ల క్రితం వెలుగులోకి వచ్చింది. జలపాతానికి జిల్లా నలుమూలల నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి నిత్యం వందల సంఖ్యలో సందర్శకులు వస్తుంటారు. మిగతా వాటితో పోల్చితే జలపాతానికి వద్దకు వెళ్లడానికి సౌకర్యవంతంగా ఉండడంతో





సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఏటా జూలై నుంచి డిసెంబర్ వరకు వస్తుంటారు.

లోతును అంచనా వేయలేం

చింతలమాదర జలపాతం దాదాపు 30 అడుగుల లోతు ఉంటుంది. వేసవిలో లోతు అనేది స్పష్టంగా కనిపిస్తుంది. వర్షాకాలం నీటితో జలపాతం కనువిందు చేస్తున్నడంతో దాని లోతును అంచనా వేయలేకపోతాం. సందర్శకులు సెల్ఫీల కోసం లోపలికి దిగి పోటీ పడుతుంటారు. సెల్ఫీల మధ్యలో లోతున్న ప్రదేశాలకు వెళ్లి నిండు ప్రాణాలు కోల్పోతున్నారు. జలపాతం వద్ద ఎక్కువగా పెద్దపెద్ద బండరాళ్లు ఉండడం, నిత్యం నీళ్లతో నిండి ఉండడంతో వాటికి సాధారణంగా పాకూరు పట్టి ఉంటుంది. కానీ పర్యాటకులు గమనించకుండా సెల్ఫీల కోసం ఎత్తునున్న బండరాళ్లను ఎక్కి ఫొటోలు దిగే క్రమంలో జారీ లోతున్న ప్రదేశాల్లో పడుతున్నారు. ఇలాంటి విన్యాసాలు చేయడంతో గల్లంతవుతున్నారు. మరోపక్క సందర్శన కోసం వచ్చే వారు మద్యం తీసుకుంటున్నారు. దీంతో మత్తులో ఈత రాకున్నా లోతుగా ఉండే ప్రదేశాలకు వెళ్లి బయటకు రాకుండా ప్రాణాలు కోల్పోతున్నారు. మత్తుకు దూరంగా ఉంటే జలపాతం వద్ద జరిగే ప్రమాదాలను కొంతవరకు నియంత్రించవచ్చు.

రాబందుల నిలయం పెంచికల్‌పేట్ రేంజ్

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని నందిగామ వద్ద గల పాలరాపు గుట్టల్లో రాబందులు ఆవాసం ఏర్పాటు చేసుకున్నాయి. ఉమ్మడి బెజ్జూరు మండలంలో 2013లో అంతరించిపోతున్న పొడుగు ముక్కు రాబందులను అటవీ వాఖ అధికారులు పాలరాపు గుట్టల్లో గుర్తించారు. వాటి సంరక్షణ కోసం ప్రత్యేకంగా బయాలజిస్టును ఏర్పాటు చేయడంతో నిరంతరం వాటి సంచారాన్ని పరిశీలించడానికి బర్డ్ వాచర్స్‌ను నియమించారు. క్రమక్రమంగా వాటి సంతతి వృద్ధి చేసుకొని సుమారు 35 వరకు రాబందులు పెరిగాయి. దీంతో పాలురాపు గుట్ట వద్ద రాబందుల సంరక్షణ కేంద్రానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చి పర్యాటకుల సంఖ్య పెరిగింది. క్రమంగా భారీ వర్షాలకు పెద్దవాగు వరదలు రావడంతో పాలరాపు గుట్టలోని గూళ్లు వర్షాలకు దెబ్బతిన్నాయి. దీంతో రాబందులు తమ ఆవాసాన్ని మహారాష్ట్రలోని కమలాపూర్ అడవుల్లోకి తరలివెల్లడంతో పాలరాపు గుట్ట వద్ద వాటి ఆవాసం ప్రశ్నార్థకంగా మారింది. ఇటీవల తిరిగి రాబందులు సొంత గూటికి రావడంతో మళ్లీ వాటి సంతతి పెరుగుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రాబందులు అంతరించిపోవడానికి వాటి ఆవాస ప్రాంతాల్లో సరైన ఆహారం లభించకపోవడమే ప్రధాన కారణంగా పక్షి ప్రేమికులు వాపోతున్నారు. మరోవైపు ఆహార అన్వేషణలో భాగంగా ఇతర ప్రాంతాలకు వలస పోతున్నాయి. దీంతో రాబందుల సంతతి, వాటి సంరక్షణ సవాలుగా మారింది. ప్రాణహిత నది ఒడ్డున ఉన్న పాలరాపు గుట్ట పొడుగున మహారాష్ట్రలోని కమలాపూర్ రేంజ్ పరిధిలోని చెల్వాడ రాబందుల స్థావరం కేవలం 20 నుండి 25 కిలో మీటర్లు మాత్రమే ఉండడంతో ఆహారం కోసం అవి వలస పోతున్నాయి. మహారాష్ట్రలో ఆహార లభ్యతతో పాటు అక్కడి అటవీ శాఖ అధికారులు వాటి సంరక్షణకు పెద్దఎత్తున చర్యలు తీసుకోవడంతో ఆహ్లాదకరంగా మారింది. పాలరాపు గుట్ట వద్దకు తిరిగి రావడంతో వాటి ఆవాసానికి, సంతాన వృద్ధికి అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పక్షి ప్రేమికులు కోరుతున్నారు.



పెద్దవాగు వద్ద పాలరాపు గుట్ట





అటవీ ప్రాంతంలో జలపాతాలు...

పెంచికల్‌పేట్ రేంజ్ పరిధిలోని గుండపెల్లి అటవీ ప్రాంతంలో వర్షాకాలంలో దుద్దులాయి జలపాతం, అగర్‌గూడ అటవీ ప్రాంతంలో కొండెంగలొద్ది జలపాతాలు ఉండడంతో మండల ప్రజలతో పాటు నియోజకవర్గంలో ప్రజలు అందాలను తిలకించేందుకు తరలివస్తున్నారు. అటవీ ప్రాంతంలో పర్యాటకులకు సౌకర్యార్థం రోడ్డును ఏర్పాటు చేయాలని పర్యాటకులు కోరుతున్నారు.

దట్టమైన అటవీ ప్రాంతం...

మండలం పెంచికల్‌పేట్ రేంజ్ దట్టమైన అటవీ ప్రాంతం ఉండడంతో ఇటు అటవీ జంతువులు, పులులకు ఆవాసంగా మారింది. రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో పులులు సంచరిస్తూ వాటి ఆవాసానికి అనుకూలంగా ఉండడం, ఆహారానికి కొరత లేకపోవడంతో రేంజ్ పరిధిలోనే స్థిరపడిపోయాయి. దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో జింకలు, దుప్పులు, కుందేళ్లు, నీలుగాయిలు వంటి అటవీ జంతువులు ఆవాసాన్ని ఏర్పాటు చేసుకున్నాయి. ఎండాకాలంలో నీటి ఎద్దడి లేకుండా అటవీ శాఖ ఆధ్వర్యంలో కుంటలను, సోలార్ పంపులను ఏర్పాటు చేయడం వల్ల నీటి ఎద్దడి లేకపోవడంతో జంతువులు ఆవాసాలను ఏర్పరుచుకొని అటవీ ప్రాంతంలోనే నివసిస్తున్నాయి.



పాలరాపు గుట్ట వద్ద రాబందులు

కార్మికులకు అండగా నిలిచేది

• ఎస్సై గుంపుల విజయ్ కుమార్

నవతెలంగాణ-కెరమెరి



నవతెలంగాణ దినపత్రిక నిరంతరం సమాజంలో జరుగుతున్న అన్యాయలను వెలుగులోనికి తీసుకువస్తూ కార్మిక లోకానికి అండగా నిలుస్తుందని కెరమెరి ఎస్సై గుంపుల విజయకుమార్ అన్నారు. కార్మికులు, బడుగు బలహీన వర్గాల సమస్యలను వెలికితీస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో నవతెలంగాణ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పత్రికా రంగంలో నవతెలంగాణ ప్రత్యేక విలువలు కలిగిన పత్రికగా అభివర్ణించారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లాలోని నవతెలంగాణ పాత్రికేయులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ పత్రికకు శుభాకాంక్షలు

• మాజీ జడ్పీటీసీ సెడ్మకి ద్రుపతాబాయి

నవతెలంగాణ-కెరమెరి



తొమ్మిది వసంతాలు పూర్తిచేసుకుని పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నవతెలంగాణ పత్రికకు మాజీ జడ్పీటీసీ ధ్రుపతాబాయి శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది సంవత్సరాలుగా నవతెలంగాణ పత్రిక ప్రజా సమస్యలను వెలికితీయడంలో కీలక భూమిక పోషిస్తుందన్నారు. సమస్యలను నిర్భయంగా రాస్తూ అనధి కాలంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ప్రజ సమస్యలను ఎప్పటికప్పుడు ముందుకు తీసుకువస్తు పరిష్కరించేల కృషి చేస్తుందని కొనియాడారు. రానున్న రోజుల్లో నవ సమాజ నిర్మాణంలో నవతెలంగాణ పత్రిక ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నవతెలంగాణ పాత్రికేయులు, సిబ్బందికే, పాఠకులకు నవ తెలంగాణ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

పక్షపాతం లేని పత్రిక నవతెలంగాణ

• ఎంపీడీఓ అంజత్ పాషా

నవతెలంగాణ-కెరమెరి



పత్రికను కొన్నేళ్లుగా చదువుతున్నాను. ఎవరి పక్షాన ఉండకుండా ప్రజల పక్షాన నిలుస్తూ, సమస్యలపై అధికారులకు సమాచారం అందిస్తూ కెరమెరి మండల ప్రజల పడుతున్న ఇబ్బందులపై నవతెలంగాణ దినపత్రిక కథనాలు రాస్తూ, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు కథనాలు రాస్తూ ప్రజలను చైతన్య పరుస్తుంది. నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

నవతెలంగాణకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

• తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు

నవతెలంగాణ-కెరమెరి



అనుక్షణం ప్రజల పక్షాన నిలుస్తూ, సమస్యలపై అధికారులకు సమాచారం అందిస్తూ, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి సమగ్రంగా తెలియజేస్తూ, నిజాయితీగా పని చేస్తున్న నవతెలంగాణ పత్రిక విలేకరులకు, సిబ్బందికి అభినందనలు. నిజాలను నిర్భయంగా రాస్తూ, నిజాయితీకి మారుపేరుగా ఉన్న నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవం సంధర్భంగా శ్రేయోభిలాషులకు ప్రత్యేక శుభాకాంక్షలు.

ప్రజలకు, ప్రభుత్వానికి వారధి నవతెలంగాణ

నవతెలంగాణ-కెరమెరి



ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ పత్రిక నిలుస్తూ స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని ఐకేపీ ఏపీఎం జగదీశ్వర్ అన్నారు నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. గిరిజన కార్మికుల పక్షాన నిలబడే ఏకైక పత్రిక నవతెలంగాణ అని అన్నారు ప్రజా సమస్యలపై రైతులకు న్యాయం చేకూరే విధంగా ప్రత్యేక కథనాలతో ప్రభుత్వాన్ని కలిగించే విధంగా కృషి చేస్తుందన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవ సందర్భంగా ప్రజలకు పాఠకులకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా..

• ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్ కలాం

నవతెలంగాణ-కెరమెరి



రాజకీయాలకతీతంగా నిలబడే ఏకైక పత్రిక నవతెలంగాణ పత్రిక అని ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్ కలాం అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన కార్మిక ఆయా సంఘాల తరఫున పోరాడే పత్రిక అన్నారు. నవతెలంగాణ పత్రిక ప్రజల పక్షాన నిలబడి సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే విధంగా నిర్భయంగా వార్త కథనాలు వస్తాయన్నారు. నిబద్ధతతో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నవతెలంగాణ పత్రిక ఏనలేని కృషి చేస్తుందని తెలిపారు. 9వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ పాత్రికేయులకు సిబ్బందికి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల గొంతుకగా నిలుస్తున్న నవతెలంగాణ

• మాజీ ఎంపీపీ పెందూర్ మోతీరాం, కెరమెరి

నవతెలంగాణ-కెరమెరి



సమాజ మార్పు కోసం ప్రగతిశీల భావాలతో ముందుకు సాగుతూ ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడుతూ 10 వసంతంలోకి అడుగుపెడుతున్న నవతెలంగాణ పత్రికకు మాజీ ఎంపీపీ పెందూర్ మోతిరాం వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకురావడంలో నవతెలంగాణ పత్రిక ముందుంటుంది. పేద, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి సమస్యలను గుర్తించి అధికారులకు ప్రభుత్వానికి దష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడంలో నవతెలంగాణ పత్రిక కీలక పాత్ర పోషిస్తుందన్నారు. వార్షికోత్సవం సందర్భంగా జిల్లాలోని నవతెలంగాణ పాత్రికేయ మిత్రులకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు



కుడ్మెత సుధాకర్
మండల విద్యాధికారి - కెరమెరి

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

నవతెలంగాణ 2015-2024 ANNIVERSARY CELEBRATIONS

అరుణ
కస్తూరిభా ప్రిన్సిపల్ - బెజ్జూర్

నవతెలంగాణ 2015-2024 ANNIVERSARY CELEBRATIONS

పాఠకులకు, పాత్రికేయ మిత్రులకు,
యాజమాన్యానికి, సిబ్బందికి
నవతెలంగాణ దినపత్రిక
9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

మీ శ్రేయోభిలాషి-రెబ్బెన

నవతెలంగాణ 2015-2024 ANNIVERSARY CELEBRATIONS

పాఠకులకు, పాత్రికేయ మిత్రులకు,
యాజమాన్యానికి, సిబ్బందికి
నవతెలంగాణ దినపత్రిక
9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

మీ శ్రేయోభిలాషి-రెబ్బెన

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

NAVATELANGANA 9th ANNIVERSARY
9వ వార్షికోత్సవం
నవతెలంగాణ
2015-2024

మీ శ్రేయోభిలాషి-తాండూర్

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు



సి. హెచ్. అంజన్న
ఏ. ఈ. ఓ - గుడ్లబోరి
మండలం కౌటాల

నవతెలంగాణ వార్షికోత్సవ శుభాకాంక్షలు



పి. రామ్‌రతన్
వాంకిడి

ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో.. ఉషోదయాన్ని నింపుతూ... అనుదినం జన స్వరంగా
తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ... పరిష్కారం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి....

నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక కు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తిర్యాణి మండల ఫెర్టిలైజర్స్

నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు



ప్రో॥ తిరుపతి : 9989173899
సతీష్ : 9640505456

మా వద్ద : అన్ని రకాల ఎరువులు, పురుగుమందులు & విత్తనాలు లభించును

అయ్యప్ప సీడ్స్ & ఫెస్టిసైడ్స్
గ్రా॥ బోయపల్లి దోర్డు, మం॥ తాండూర్, జి॥ మంచిర్యాల

ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో.. ఉషోదయాన్ని నింపుతూ...
అనుదినం జన స్వరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ...
పరిష్కారం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి....

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

మీ శ్రేయోభిలాషి - కాగజ్‌నగర్

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు



రాజేశ్వర్
ఆర్ఎంపిల సంఘం మండల అధ్యక్షులు
- కౌటాల, జిల్లా ఆసిఫాబాద్

నవతెలంగాణ దిన పత్రిక
9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు





సతీష్
ఎపిఓ - పెంచికల్‌పేట్

చంద్రశేఖర్
కార్యదర్శి - ఎల్కపెల్లి
మం॥ పెంచికల్‌పేట్

ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో.. ఉషోదయాన్ని నింపుతూ...
అనుదినం జన స్వరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ...
పరిష్కారం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి....

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

మీ శ్రేయోభిలాషి - ఆసిఫాబాద్

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు



సోగల కల్పన
ఎఈఓ - తుమ్మిడిహెట్టి క్లస్టర్
మం॥ కౌటాల

ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో..
ఉషోదయాన్ని నింపుతూ... అనుదినం జన స్వరంగా
తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ...
పరిష్కారం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి,
పాత్రికేయులకు, సిబ్బందికి....

నవతెలంగాణ దిన పత్రిక
9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



చౌదరి రాజేష్
పంచాయతీ కార్యదర్శుల సంఘం
దహెగాం మండల అధ్యక్షులు

మండల పంచాయతీ కార్యదర్శులు - దహెగాం

దీపక్‌రెడ్డికి ఉత్తమ క్రీడాకారుడి అవార్డు

నవతెలంగాణ-లోకేశ్వరం

మండల కేంద్రానికి చెందిన కొమ్ముల శారద - కళ్యాణ్‌రెడ్డి కుమారుడు కొమ్ముల దీపక్‌రెడ్డికి ఉత్తమ క్రీడాకారుడి అవార్డు దక్కింది. క్రికెట్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో భాగంగా అంతర్జాతీయ క్రికెట్ నేపాల్‌లో(సాఫ్ట్ బాల్), జాతీయ స్థాయి బీహార్‌లో(గ్రీస్ బాల్)తో అండర్ -6 లెవెల్‌లో ఆడాడు. ఈ సందర్భంగా గురువారం జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ చేతుల మీదుగా ఉత్తమ క్రీడాకారుడిగా అవార్డు పొందాడు. దీపక్ రెడ్డి రాజుర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు అభినందించారు.



ప్రిన్సిపాల్ మాధవ్‌రావుకు సన్మానం

నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొంత కాలంగా ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన మాధవరావును గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ రవీందర్, తాంసి, గుడిహత్నూర్, ఆదిలాబాద్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో పాటు లెక్చరర్స్, గ్రామస్తులు లక్ష్మణరావు, ధనంజయరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కాటిపెల్లి శ్రీనివాసరెడ్డి, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



భూమి ఎక్కువ..పట్టాలో తక్కువ..!

- అధికారుల తప్పిదం.. ఆదివాసులకు అన్యాయం
- ఎకరాల్లో భూమి ఉంటే సెంట్లలో నమోదు
- ఏండ్లుగా ప్రభుత్వ ప్రయోజనాలు దూరం
- పరిష్కరించాలని ఆదివాసీ గిరిజనుల వేడుకోలు

ఆదిలాబాద్ గ్రామీణ మండలం చిన్న సల్పలగూడకు చెందిన ఈ రైతు పేరు తుకారం. గ్రామంలో సర్వే నెం.16-33-3లో మూడు ఎకరాల భూమి ఉంది. గతంలో రెవెన్యూ అధికారులు ఈ భూమికి సంబంధించి పట్టా జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం జారీ చేసిన కొత్త పట్టాల్లో మాత్రం కేవలం 33సెంట్లు మాత్రమే భూమి ఉందని నమోదు చేశారు. ఇదే గ్రామానికి చెందిన సిడాం రుకుంబాయి అనే మహిళ పేరిట పాత పట్టాలో ఐదు ఎకరాలు ఉండగా కొత్తగా జారీచేసిన పట్టాలో మాత్రం కేవలం 20గుంటలు మాత్రమే ఉన్నట్లు నమోదు చేశారు. ఇలా ఆ గ్రామంలోని అనేక మందిని ఇదే సమస్య బాధిస్తోంది. వాస్తవ సాగుకు ప్రస్తుతం ఉన్న పట్టాలో ఉన్న భూమికి పొంతన లేకుండా ఉండటంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని చెబుతున్నారు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

అధికారుల తప్పిదం కారణంగా ఆదివాసులు అన్యాయానికి గురికావాల్సి వస్తోంది. తాతముత్తాల కాలం నుంచి వారు సాగు చేసుకొని జీవిస్తున్న భూమిని కూడా పరోక్షంగా దూరం చేసే పరిస్థితికి తీసుకొచ్చారు. రెవెన్యూ రికార్డుల్లో తప్పుగా నమోదు చేయడం కారణంగా అనేక ఏండ్ల నుంచి ప్రభుత్వ ప్రయోజనాలకు దూరం కావాల్సి వస్తోంది. వాస్తవ సాగులో ఉన్న భూమికి..ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన పట్టాలకు పొంతనలేకుండా ఉండటం వారికి ఇబ్బందికరంగా మారుతోంది. రాష్ట్ర ఆవిర్భావానికి ముందు రెవెన్యూ రికార్డుల ఆధారంగా వారికి జారీ చేసిన పట్టాల్లో మాత్రం పూర్తిస్థాయిలో నమోదు చేయగా.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014-15 ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన భూ దస్త్రాల ప్రక్షాళనతో పాటు కొత్త పట్టాలు జారీ చేసింది. వాస్తవ సాగు భూమి కంటే పట్టాల్లో తక్కువగా నమోదు చేయడం కారణంగా ప్రభుత్వ ప్రయోజనాలకు దూరం కావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అనేక మందికి ఇదే సమస్య

ఆదిలాబాద్ గ్రామీణ మండలం చిన్న సల్పలగూడలో సుమారు 30ఆదివాసీ కుటుంబాలు జీవిస్తుంటాయి. వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా బతుకుతున్న వీరికి రాష్ట్ర ఆవిర్భావానికి ముందు సాగు చేస్తున్న పట్టాలకు రెవెన్యూశాఖ అధికారులు పట్టాలు జారీ చేశారు. పోడు పట్టాలు కాకుండా రెవెన్యూ భూమి ఉండటంతో వాటిని జారీ చేశారు. దీంతో వారి పూర్వీకుల కాలం నుంచి వాటిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ప్రభుత్వం భూదస్త్రాల ప్రక్షాళన పేరిట ధరణి పోర్టల్‌లో భూముల వివరాలను నమోదు చేసింది. పాతపట్టాల స్థానంలో తెలంగాణ ప్రభుత్వ ముద్రతో కొత్తగా రెవెన్యూ అధికారులు పట్టాలు జారీ చేశారు. ఇందులో చాలా మందికి ఐదు నుంచి పది ఎకరాల్లోపు రెవెన్యూ భూమి ఉండగా.. పట్టాల్లో మాత్రం సెంట్ల రూపంలో నమోదు చేశారు. మూడు ఎకరాలు ఉంటే 20గుంటలు అని..ఐదు ఎకరాల వరకు ఉండగా కేవలం 30 సెంట్లు ఇలా అనేక మందికి నమోదు చేశారు. సర్వేయర్లు, రెవెన్యూ అధికారుల తప్పిదం కారణంగా ఆదివాసులు నష్టపోవాల్సి వస్తోంది.





ప్రభుత్వ ప్రయోజనాలకు దూరం

ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన పోడు పట్టాలు కాకుండా వీరి వద్ద ప్రత్యేకంగా రెవెన్యూ శాఖ జారీ చేసిన పట్టాలు ఉన్నాయి. కానీ వాస్తవ భూమి కంటే తక్కువగా పట్టాల్లో నమోదై ఉండటంతో ప్రభుత్వ ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు పథకం డబ్బులు కూడా అతి తక్కువగా వస్తున్నాయి. గుంటలో మాత్రమే భూమి ఉన్నట్లు ఉండటంతో వాటికి మాత్రమే రైతుబంధు వస్తోంది. బ్యాంకు రుణం కూడా తక్కువగా రావడంతో పంట పెట్టుబడికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత పదేండ్లుగా ఈ సమస్య వారిని వెంటాడుతున్నా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆదివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టిసారించి న్యాయం చేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మానవ జీవితంలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత

నవతెలంగాణ-నస్పూర్

మానవ జీవితంలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని, క్రీడలతో శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉంటామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి కీర్తి రాజ్‌వీర్‌తో కలిసి మెడల్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు నిత్యం కొంత సమయం వ్యాయామం, క్రీడలకు కేటాయించినట్లయితే శారీరకంగా ధృఢంగా ఉండటంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. చేసే పనిలో ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. స్నేహభావం పెంపొందుతుందని, క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని, జీవితంలో ఎంచుకున్న లక్ష్యాలను సాధించడంలో దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు దుర్గాప్రసాద్, జిల్లా పరిషత్ గణపతినాయక్, అధికారులు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అవగాహన కల్పించి..ఆసుపత్రికి తరలించి..



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని కరత్వాడ ఆదివాసీ గ్రామానికి చెందిన గర్భిణీ పెందూర్ సుశీలను గురువారం నార్నూర్ ఆస్పత్రికి తరలించారు. ఝరి పీహెచ్‌సీకి డాక్టర్ సంజీవ్ కుమార్, హెచ్‌ఈఓ రాథోడ్ రవీందర్ గ్రామాన్ని సందర్శించి గర్భిణీ కుటుంబానికి అవగాహన కల్పించారు. అనంతరం అమ్మ ఒడి వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు జరిగితే తల్లీబిడ్డ సురక్షితంగా ఉంటారని పేర్కొన్నారు. వారి వెంట వైద్య సిబ్బంది మెస్రం శ్రీదేవి, ఆశా బాదుబాయి ఉన్నారు.

జీవితంపై విరక్తితో వృద్ధుడు ఆత్మహత్య

నవతెలంగాణ-బోథ్

మండలంలోని కనుగుట్ట గ్రానికి చెందిన ఆకుల నడిపెన్న(80) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం..నడిపెన్న భార్య 18 సంవత్సరాల నుండి పక్షవాతంతో బాధపడుతోంది. ఆసుపత్రిలో చికిత్స పొందినా ఆరోగ్యం నిలకడగా లేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది గురువారం ఇంట్లోనే ఉరేసుకున్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు.

వృద్ధుల పట్ల సేవాభావం కలిగి ఉండాలి



నవతెలంగాణ-తలమడుగు

వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని రిటైర్డ్ డీఎస్పీ శివప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని లింగి వృద్ధాశ్రమంలో తన సోదరుడు నిజామాబాద్‌కు చెందిన శివచరణ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా లింగి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానంతో పాటు పండ్లు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవత దృక్పథంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పుట్టినరోజు వేడుకలు వృద్ధులతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు దెబ్బడి అశోక్ పాల్గొన్నారు.

ఇంటింటికీ సీపీఐ

నవతెలంగాణ-లక్షెట్టిపేట

మండలంలోని దొడేపల్లి గ్రామపంచాయతీలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ సిపిఐ బలోపేతమే లక్ష్యంగా ఇంటింటి కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, లింగం రవి, మండల కార్యదర్శి మేదరి దేవవరం, సహాయ కార్యదర్శి కేతిరెడ్డి రమణారెడ్డి, దుర్గం దేవన్న పాల్గొన్నారు.

సాయినగర్ కాలనీని ప్రత్యేక వార్డుగా గుర్తించాలి

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీని ప్రత్యేక వార్డుగా గుర్తించి ఓటరు జాబితాను ప్రకటించాలని గురువారం ఎంపిడిఓ కార్యాలయంలోని మాజీ వార్డు సభ్యుడు షేక్ షాకీర్ ఇన్చార్జి ఎంపీడీవో జీవన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. రాబోవు పంచాయతీ ఎన్నికల్లో సాయినగర్‌ను ప్రత్యేక వార్డుగా గుర్తించి ఎలక్ట్రోరల్ జాబితాను తయారు చేయాలని కోరారు. గతంలో ఈ కాలనీ వివిధ వార్డులలో విభజించి ఉండటంతో వార్డు సభ్యుడు లేక అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ హసీబ్, రాజేందర్, జూనెద్, మున్సిఫ్, ప్రేమ్‌సింగ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సహకార సంఘం సీఈఓ సస్పెన్షన్

నవతెలంగాణ - హాజీపూర్

మంచిర్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ పెంట సత్యనారయణను విధుల నుండి తొలగిస్తూ జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ చేసి తొలగిస్తున్నట్లు తెలిపారు.

సాయి కుంట చెరువును కాపాడాలి

నవతెలంగాణ-మంచిర్యాల

పట్టణంలోని సాయికుంట చెరువును కబ్జాదారుల నుంచి కాపాడాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. గురువారం మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయానికి ఉపయోగపడాల్సిన చెరువులను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల సహకారంతో రియల్ వ్యాపారులు కబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు విచారణ చేపట్టి కబ్జాకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చెరువును కాపాడాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఐక్య విద్యార్థి సంఘం నాయకులు షేక్ సల్మాన్ పాషా, జుమ్మిడి గోపాల్, పూరెల్ల సతీష్, రేగుంట క్రాంతికుమార్ ఉన్నారు.

ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

నవతెలంగాణ-నిర్మల్

ప్రభుత్వ రంగ స్కీముల్లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, డైలీవేజ్, టైంస్కేల్ పద్ధతుల్లో పనిచేస్తున్న మహిళా కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దారుణంగా విఫలమయ్యాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయు భవనంలో ప్ల కార్డ్స్‌తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ జిల్లా, పట్టణ, మండల కేంద్రాలలో ప్రైవేటు షాపింగ్ మాల్స్, సూపర్ మార్కెట్స్, పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. పనిప్రాంతాల్లో మౌళిక సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. పని వేళల్లో కనీసం కూర్చోవడానికి కుర్చీలను ఏర్పాటు చేయడం లేదన్నారు. వీటన్నింటిపై కార్మిక శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. పర్యవేక్షణ లోపం వల్లనే మహిళా కార్మికులు దోపిడీకి గురవుతున్నారని అన్నారు. తక్షణమే ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న మహిళలకు కనీస వేతనాలు, సరైన సౌకర్యాలు కల్పించేలా జిల్లా కార్మిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం, ఐసిడిఎస్ నేషనల్ హెల్త్ మిషన్ లాంటి కేంద్ర ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న ఆశాలు, అంగన్వాడీలు, మధ్యాహ్నా భోజనం పథకం కార్మికులు, ఐకేపీ వివోఏలు లాంటి స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఇన్సూరెన్సు కల్పించడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్, అవుటసోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు ఇతర సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వడం లేదన్నారు. మహిళా కార్మిక ఉద్యోగుల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు డి.పోశెట్టి, జిల్లా శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ బి.లలిత, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ.రాజమణి, జిల్లా కోశాధికారి శైలజ, ఖానాపూర్ ప్రాజెక్టు కార్యదర్శి ప్రసాద పాల్గొన్నారు.



వైన్స్‌లలో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుల అరెస్టు



నవతెలంగాణ-నిర్మల్

ఇటీవల జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ గల సాయి వైష్ణవి బార్ అండ్ రెస్టారెంట్‌లో దొంగతనానికి పాల్పడిన నలుగురు దొంగలను అరెస్టు చేసినట్టు పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురువారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని వైయస్సార్ కాలనీలో నివాసముండే రాపెన్వాడ్ రఘు, పాండురంగ పవర్, మక్కల శ్రీను, జాదవ్ దిలీప్, రాపని సోనీ అనే మిత్రులు కూలి పని చేసేవారు. రోజు సాయంత్రం వారి పనుల అనంతరం కలిసి మద్యం తాగేవారు. రోజు వారి కూలితో వచ్చే డబ్బులు మద్యం తాగడానికి, జల్సాలకు, కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో మద్యం కోసం వైన్స్ షాపుల్లో దొంగతనం చేయాలని నిశ్చయించుకున్నారు. మొదటగా పథకం ప్రకారం స్థానిక మయూరి హోటల్ వద్ద గల వెంకటేశ్వర వైన్స్‌లో, ఖానాపూర్ రోడ్‌లోని సిరి వైన్స్‌లో దొంగతనం చేశారు. ఆ తర్వాత ఈ నెల 27న అర్ధరాత్రి సోఫీనగర్‌లోని సాయి వైష్ణవి బార్ అండ్ రెస్టారెంట్‌లో దొంగతనానికి వెళ్లి రెస్టారెంట్‌లో ఉన్న కెమెరాలు, టీవీ, తలుపు షట్టర్ తాళాలు రాడ్లతో పగులగొట్టి కౌంటర్‌లో ఉన్న రూ.40వేల నగదు, ఒక కంప్యూటర్, కొన్ని మద్యం బాటిళ్లు దొంగలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని సిసిఎస్ పోలీసుల సహకారంతో కేవలం 24 గంటల్లోనే దొంగలను పట్టుకున్నారు. 24 గంటల్లోనే దొంగతనాన్ని ఛేదించిన ఎస్ఐ సాయికృష్ణ, ఎం.రవి, రమేష్ నేతృత్వంలో కానిస్టేబుళ్లు సౌకత్, తిరుపతి, గణేష్, హోంగార్డ్ సతీష్‌ను సీఐ అభినందించారు.

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి



నవతెలంగాణ-నిర్మల్

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో గణేష్ ఉత్సవాల నిర్వహణపై ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల జిల్లా అధికారులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్మల్, బైంసా, ఖానాపూర్ పట్టణాలలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి గణేష్ మండపం వద్ద విద్యుత్, జనరేటర్ సౌకర్యం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పట్టణ ప్రధాన వీధుల గుండా రహదారులకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని, పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. రహదారుల వెంబడి, మండపాల వద్ద ఎలాంటి విద్యుత్ లూజ్ వైర్లు, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్మల్ పట్టణంలో బంగల్‌పేట్ చెరువు వద్ద, అలాగే బైంసా పట్టణంలో గడ్డెన్న వాగు ప్రాజెక్టు వద్ద బార్కెట్లు, క్రేన్లు, అంబులెన్స్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ జిల్లాలో వినాయక ఉత్సవాలను ఘనంగా, శాంతియుతంగా జరుపుకునేలా పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రతి గణేష్ మండపం వద్ద సీసీ కెమెరాలతో పాటు నిరంతరం పోలీస్ బందోబస్తు, వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక శబ్దం వచ్చే డీజేలకు అనుమతి లేదని ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. సమావేశంలో బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, మున్సిపల్ చైర్మన్ గంధ్రత్ ఈశ్వర్, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవోలు కోమల్‌రెడ్డి, రత్న కళ్యాణి, డీఎస్పీ గంగారెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస్, నిర్మల్, బైంసా, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు రాజు, రాజేష్‌కుమార్, మనోహర్, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

భేషరతుగా రైతు రుణమాఫీ అమలు చేయాలి

ఆసిఫాబాద్ : రైతులకు భేషరతుగా రెండు లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్ అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరికీ భేషరతుగా 2లక్షల వరకు రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా వేయకపోవడంతో రైతులకు తగిన సమయంలో పెట్టుబడి సహాయం అందక దళారులను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. వెంటనే రైతు భరోసా వేయాలన్నారు. జీవో 567లో అనేక నిబంధనలు పెట్టడం ఫలితంగా జిల్లాలో చాలా మంది రైతులకు రుణ మాఫీ కాలేదన్నారు. 22లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమ చేసినట్టు ప్రభుత్వం ప్రకటించిందని, 100 శాతం రైతులకు రుణమాఫీ చేసినట్లు చేసిన ప్రకటన సరైంది కాదన్నారు. వెంటనే ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గొడిసెల కార్తీక్, రాజేందర్, నాయకులు మాలశ్రీ, టికనంద్ పాల్గొన్నారు.



గిడుగు జాతీయ సాహితీ పురస్కారాలు అందుకున్న కవులు, కళాకారులు



నవతెలంగాణ-నిర్మల్

తెలుగు భాష దినోత్సవం పురస్కరించుకొని గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిడుగు జయంతి వేడుకలు ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన పలువురు కవులు గిడుగు జాతీయ పురస్కారాలు, గిడుగు జాతీయ కళాసేవ పురస్కారాలు అందుకున్నారు. కవులు పోలీస్ భీమేశ్, తుమ్మల దేవరావ్‌తో పాటు కళా సేవారంగంలో నేరెళ్ల హనుమంతు, తొడిశెట్టి పరమేశ్వర్ గిడుగు జాతీయ పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ లిటరేచర్ అండ్ వెబ్సైట్ కమిటీ చైర్మన్ టిడి.జనార్దన్, ప్రముఖ కవి బిక్కి కృష్ణ, తెలుగు వన్ నిర్మాత కంఠంనేని రవిశంకర్, ఆంధ్రప్రభ సంపాదకులు వైఎస్ ఆర్ శర్మ, విమల సాహితీ అధ్యక్షులు డా.జల్ది విద్యాధర్, గిడుగు రామమూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు గిడుగు రామమూర్తి ముని మనవరాలు కాంతికృష్ణ పాల్గొని పురస్కారాలు అందించారు. పురస్కారాలు అందుకున్న జిల్లాకు చెందిన కవులు, రచయితలు, కళాకారులకు పలువురు అభినందనలు తెలిపారు.

ఘనంగా అన్నాభావు సాఠే జయంతి

నవతెలంగాణ-నార్నూర్

గాదిగూడ మండల కేంద్రంలో గురువారం సాహిత్య సామ్రాట్ అన్నాభావు సాఠే 104వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చంద్రకళ రాజు, వైస్ ఎంపీపీ యోగేష్ అసోసియేషన్ సభ్యులు అన్నాభావు సాఠేతో పాటు మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. నేటి సమాజంలో యువత మహనీయుల అడుగుజాడల్లో నడిచి సమాజం, దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయనందం, అసోసియేషన్ సభ్యులు కే.శివాజీ, గణపత్, శేఖర్, గ్రామ పటేల్ నాగోరావ్, గ్రామపెద్దలు కోటంబె డిగాంబర్, అనురోద్ గ్రామస్తులు ఉన్నారు.

కొలాం గూడలో వైద్యశిబిరం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని బొడ్డిగూడ, కొలాం గిరిజన గ్రామాల్లో గురువారం జన్ మన్ పథకంలో భాగంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భవతులకు పరీక్షలు నిర్వహించారు.



వారికి అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ర్యాఫీడ్ ఫీవర్ సర్వేను నిర్వహించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ వైద్యశిబిరంలో డా.పూజిత, సిబ్బంది జ్యోతిక, చంప, పవార్ సురేష్ పాల్గొన్నారు.

ఎస్ఆర్ పాఠశాలలో క్రీడా దినోత్సవం

- పాల్గొన్న డీఎస్పీ జీవన్‌రెడ్డి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని ఎస్ఆర్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా డీ.ఎస్పీ జీవన్ రెడ్డి, ఎస్ఆర్ జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలను వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలు శారీరక, దారుఢ్యానికి ఎంతో ఉపయోగమని అన్నారు. పాఠశాల క్రీడలు, మానసిక ఆనందం పెంపొందిస్తాయని, క్రీడలు క్రమశిక్షణ నేర్పుతాయని విద్యార్థులు క్రీడలలో పాల్గొని, రాష్ట్రస్థాయిలో దేశ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణను పట్టుదలను నీతి నిజాయితీలను పెంపొందిస్తాయని తెలియపరిచారు. కార్యక్రమంలో ఎస్ఆర్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ హనుహన్ ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో సదుపాయాలు కల్పించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలోని ఉన్న వసతి గృహాలలో సదుపాయాలు లేక పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని, వసతి గృహాల్లో సదుపాయాలు కల్పించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ డాక్టర్ ఎండీ షాహిద్ అన్నారు. ఈ విషయమై గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షిషాను కలిసి వినతిపత్రం అందజేశారు. బాలికల ఉన్న వసతి గృహాలలో మహిళా సిబ్బందిని నియమించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పెందూర్ మధు, జిల్లా కోకన్వీనర్ రాథోడ్ రోహిదాస్ నాయక్, బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జాదవ్ సాంబశివరావు, జిల్లా కమిటీ సభ్యులు సూర్యకాంత్ వాగ్మా రే, పాండురంగ పెందూర్, దత్తు రాజ్ పాల్గొన్నారు.

ఘనంగా ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-నిర్మల్

భారత హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ 119 జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గురువారం జిలా క్రీడాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ చైర్మెన్ గంధ్రత్ ఈశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విశ్వ విఖ్యాత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. నేటి తరం క్రీడాకారులకు ధ్యాన్‌చంద్ స్ఫూర్తి అని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు జిల్లా క్రీడాశాఖ అధికారి బి.శ్రీకాంత్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్స్ అసోసియేషన్ కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, జిల్లా క్రీడాధికారి శ్రీనివాస్, డీఆర్డీఓ విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాల అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేతో సమావేశమై కళాశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కళాశాలలో ప్లే గ్రౌండ్, ప్రహరీ గోడ, స్పోర్ట్స్ కిట్స్, కంప్యూటర్‌లను కళాశాలకు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచాయతీ రాజ్ డీఈకి ఫోన్‌లో మాట్లాడి కళాశాల ప్రిన్సిపాల్‌తో కలిసి కళాశాలలో ప్లే గ్రౌండ్, ప్రహరీ గోడకు సంబంధించిన అయ్యే వ్యయం ఖర్చుల నివేదికలను తనకు అందజేయాలని సూచించారు. స్పోర్ట్స్ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసి కళాశాలలో స్పోర్ట్స్ కిట్లు మంజూరు అయ్యే విధంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

భేషరతుగా రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేయాలి

- కలెక్టరేట్ ఎదుట వామపక్షాల ధర్నా



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రైతులకు బేషరతుగా రూ.2లక్షలు రుణమాఫీ చేయాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వామపక్షాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి.జగన్‌సింగ్, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.వెంకట్ నారాయణ మాట్లాడుతూ రైతులందరికీ బేషరతుగా రూ.2లక్షల వరకు రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోస వేయక పోవడంతో రైతులకు తగిన సమయంలో పెట్టుబడి సహాయం అందక మధ్య దళారులను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. వెంటనే రైతు భరోసా వేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామంటే రైతులు, రాజకీయ పార్టీలు అన్ని స్వాగతించాయని, ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందించాయని అన్నారు. కానీ జీఓ నెం.567లో అనేక నిబంధనలు పెట్టడం ఫలితంగా జిల్లాలో ఇప్పటికి కేవలం 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. 22 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమ చేసినట్టు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రైతులందరికీ మూడో విడత రుణమాఫీ పూర్తి అయినట్టు స్వయన ముఖ్యమంత్రి ప్రకటించడంతో రుణమాఫీ కాని రైతుల్లో ఆందోళన మొదలయ్యిందని అన్నారు. రైతులు రోడ్లమీదకు వచ్చారన్నారు. రైతులని సముదాయించాల్సింది పోయి, తలమడుగు, రుయ్యాడి గ్రామంలో రైతులపై కేసులు నమోదు చేశారన్నారు. ఆ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పాల్గొన్న ఆదివాసీ రైతులు రెండు లక్షలలోపు రుణం ఉన్నవారు. రేషన్ కార్డు, పట్టాపాస్ బుక్ ఉన్నవారు అలాంటి వారికీ కూడా రైతు రుణమాఫీ కాలేదన్నారు. 100 శాతం రుణమాఫీ ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. వెంటనే బేషరతుగా రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లంక రాఘవులు, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, నాయకులు లింగాల చిన్నన్న, అగ్గిమల్ల స్వామి, లంక జమున, కోవే శకుంతల, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు కొడప సురేష్, కుంరే నితీష్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు దండేకర్ వామన్, గౌరాల సుభాష్‌తో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆదివాసీ రైతులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో వైద్యుల భద్రత ముఖ్యమైనది

- ఎస్పీ గౌస్ ఆలం
- రిమ్స్ కళాశాలలో భద్రత అంశాల పరిశీలన
- విద్యార్థులకు ర్యాగింగ్, డ్రగ్స్, సైబర్ క్రైమ్ అంశాలపై అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆస్పత్రిలో వైద్యుల భద్రత ముఖ్యమైనదని ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. గురువారం రిమ్స్ కళాశాల ఆస్పత్రిని సందర్శించి భద్రతాపరంగా తీసుకుంటున్న అంశాలను పర్యవేక్షించారు. ముందుగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసిన విధానం ప్రతి ఒక్క ముఖ్యమైన ప్రదేశాన్ని సీసీటీవీ కెమెరాలతో అనుసంధానం చేయాలని సూచించారు. కళాశాల, హాస్టల్ పరిసర ప్రాంతాలను రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌తో కలిసి తిరిగి లోపాలను సరిచేయాలని సూచించారు. రాత్రి సమయాల్లో కళాశాల హాస్టల్ ప్రాంతాలలో ప్రయివేటు సెక్యూరిటీ ఏజెన్సీ ద్వారా ఏర్పాటు చేసిన సిబ్బందిని పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. అత్యవసరమైన సమయాల్లో వైద్యులకు రక్షణగా ముందుండాలని, పోలీసు సిబ్బంది వచ్చేంతవరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వైద్యులను కాపాడాలని సూచించారు. ప్రయివేటు సిబ్బందికి పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి అత్యవసరమైన సమయాలలో స్పందించే విధానాలను శిక్షణను అందజేస్తామని తెలిపారు. రిమ్స్ కళాశాలలో పోలీస్ అవుట్ పోస్ట్‌లో 24 గంటలు పనిచేసే ఒక ల్యాండ్ లైన్ కనెక్షన్ ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచుతామన్నారు. రెండు షిఫ్టులు నందు అదనంగా ప్రత్యేక పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రిమ్స్‌లో పాయింట్ బుక్స్‌ను ఏర్పాటు చేసి గస్తీ నిర్వహించే సిబ్బంది ద్వారా రాత్రి సమయాల్లో పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ అంశాలను తెలియజేస్తూ ప్రస్తుతం సైబర్ క్రైమ్ నేరగాళ్ల అవలంబిస్తున్న విధానాలను విద్యార్థులకు సవివరంగా వివరించారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు ఉపయోగిస్తున్న ఓటీపీ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, పోలీస్ డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ లాంటి అంశాలను విద్యార్థులకు తెలియజేశారు.



అనవసరమైనటువంటి, సెక్యూరిటీ లేనటువంటి అప్లికేషన్లను మొబైల్ ఫోన్లో వినియోగించుకోకుండా చూడాలన్నారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా నివారించే విధానాలను తెలియజేశారు. సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 అదేవిధంగా సైబర్ క్రైమ్ వెబ్‌సైట్లను విద్యార్థులకు తెలియజేసి, అత్యవసర సమయంలో స్పందించాలని సూచించారు. డ్రగ్స్‌పై అవగాహన కోసం డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యపరంగా వచ్చే సమస్యలపై, డ్రగ్స్ వినియోగం కూడా నేరంగా పరిగణించే పద్ధతిని విద్యార్థులకు వివరించారు. ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా నిర్మించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తున్న విషయాన్ని తెలియజేశారు. జిల్లాలో నూతనంగా గంజాయిని తాగిన వారిని కనుగొనేందుకు ప్రత్యేక కిట్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా పట్టిబడ్డ వారిపై కూడా తగిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. కళాశాలలో గంజాయి, మత్తు పదార్థాలకి సంబంధించిన సమాచారం జిల్లా పోలీసు యంత్రాంగానికి తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు.

ర్యాగింగ్ చట్టరీత్యా నేరం...

కళాశాలలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేయడం జరుగుతుందని, ఇది చట్టరీత్యా నేరమని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇష్టం లేని పనిని బలవంతంగా చేయించడం, రకరకాల పద్ధతిలో ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరమన్నారు. సున్నితమైన మనస్తత్వం కలవారు ర్యాగింగ్‌కి గురైనప్పుడు ఆత్మహత్యకు పాల్పడతారని దీన్ని దృష్టిలో ఉంచుకొని కళాశాలలో విద్యను అభ్యసించాలని సూచించారు. ర్యాగింగ్‌పై ఉన్న ప్రస్తుత చట్టాన్ని విద్యార్థులకు సవివరంగా వివరించారు. తన సొంత అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ర్యాగింగ్ జరిగి విద్యార్థిపై ర్యాగింగ్ కేసు నమోదు అయినప్పుడు జరిగే శిక్షలపై విద్యార్థులకు వివరించారు. యాంటీ ర్యాగింగ్ టోల్ ఫ్రీ నెంబర్‌ను, వెబ్‌సైట్‌ను విద్యార్థులకు తెలియజేసి అత్యవసర సమయాల్లో స్పందించాలాన్నారు. చివరగా పోలీసులు ప్రజల రక్షణకై, భద్రతను కాపాడటానికి 24 గంటలు కృషి చేస్తారని తెలియజేశారు. సైబర్ క్రైమ్ నివారణ సైబర్ క్రైమ్ జరుగు పద్ధతులపై డ్రగ్స్ వినియోగం నివారణ లాంటి అంశాలపై సవివరంగా ఉండే పోస్టర్లను ఆవిష్కరించారు. డ్రగ్స్ వాడను, డ్రగ్ ఫ్రీ సొసైటీ ఏర్పాటుకు కృషి చేస్తాను, డ్రగ్స్‌పై ఎటువంటి సమాచారాన్ని తెలియజేస్తాను అని విద్యార్థులచే ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.సురేందర్‌రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్.జీవన్‌రెడ్డి, హసీబుల్లా, బి.సురేందర్‌రెడ్డి, టీఎస్ న్యాబ్ ఎం.పద్మనాభం, రిమ్స్ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్, సూపరింటెండెంట్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, సీఐలు ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో చేరికలు కొనసాగుతున్నాయి. తాజాగా 15వ వార్డు భగత్‌సింగ్ నగర్ నుంచి లోక ప్రవీణ్‌రెడ్డి, అల్లూరి రాజు ఆధ్వర్యంలో అనంతరం బండి దేవిదాస్‌చారి, మంచాల మల్లయ్య, బండి నర్సింహచారి, రాహుల్, సోమన్న, అనక గంగారాం, మడావి సంతోష్, అఫ్రోజ్ ఆధ్వర్యంలో 4వ వార్డు బంగారిగూడ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కంది శ్రీనివాస్‌రెడ్డి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ అంటేనే పేదలు, గరీబోళ్ల పార్టీ అని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాయే ఎగరాలన్నారు. ఇప్పటికే ఇచ్చిన అనేక హామీలను అమలు చేసి ప్రజలకు మరింత చేరువైందన్నారు. రైతు సంక్షేమాన్ని కాంక్షించి ప్రభుత్వం రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా కొందరికీ



కాకపోవచ్చని, కానీ అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి తీరుతుందన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్, లోక ప్రవీణ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాందాస్ నాక్లే, కౌన్సిలర్లు బండారి సతీష్, సంద నర్సింగ్, ఆవుల వెంకన్న, రామ్ కుమార్, దర్శనాల లక్ష్మణ్, జాఫర్ అహ్మద్, నాయకులు బూర్ల శంకరయ్య, క్యాతం శివ ప్రసాద్‌రెడ్డి, శ్రీరామ్, దినేష్‌గౌడ్, కొండూరి రవి, నిమ్మల ప్రభాకర్, ఎంఏ ఖయ్యూమ్, దుర్గం శేఖర్, షేక్ మన్సూర్, శంకర్ భోగ్రే, దాసరి ఆశన్న, అఫ్రోజ్ పాల్గొన్నారు.

సామ్ మామ్ పిల్లలను గుర్తించాలి



నవతెలంగాణ-నార్నూర్

అంగన్‌వాడీ కేంద్రాల్లో సామ్‌మామ్ పిల్లలను గుర్తించి, హయర్ సెంటర్ డాక్టర్ దగ్గరికి పంపాలని పీహెచ్‌సీ డాక్టర్ రాంబాబు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సీడీపీఓ శారద ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. సామ్ మామ్ పిల్లలపై ఆరా తీశారు. మెనూ ప్రకారం పిల్లలకు పాలు గుడ్లు బాలామృతం అందించాలన్నారు. అవగాహన కార్యక్రమంలో హెచ్ఈఓ తులసీదాస్, హెల్త్ సూపర్‌వైజర్లు చౌహాన్ చరణ్‌దాస్, సత్యవ్వ, గణేష్ కుమారి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఉమా, ప్రదీపిక, సంధ్యరాణి, లింగమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ హిమబిందు, ప్రియాంక, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

ఆదివాసీ కళా ప్రతిభా పురస్కార్ పోస్టర్లు విడుదల



నవతెలంగాణ-ఉట్నూర్

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివాసీ కళ సంక్షేమ సంఘం మూడో వార్షికోత్సవంలో భాగంగా గురువారం ఆదివాసీ కళా ప్రతిభ పురస్కారాల పోస్టర్లను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాల ఆట పాటలతో కళాకారులు ఉన్నత స్థానాల్లో రాణించాలని అన్నారు. దానికి తగిన ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ ఆదివాసీ కళలలో అనేక కళలున్నాయని, వాటిలో ప్రతిభ గాంచిన కళాకారులకు ఈ పురస్కారాన్ని అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 9న ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్ పీఎమ్మార్సీలో నిర్వహించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఆడ భీంరావు, సోయం నరేష్, ఆనంద్, ఆదివాసీ నాయకులు కాత్లే శేఖర్, విక్రమ్ పాల్గొన్నారు.

పర్యాటక అభివృద్ధికి చేయూత నివ్వాలి

- మాజీ జిల్లా జెడ్పీటీసీల ఫోరం కన్వీనర్ రాజేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-సారంగాపూర్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యాటక అభివృద్ధికి కృషి చేయాలని మాజీ జిల్లా జెడ్పీటీసీల ఫోరం కన్వీనర్ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డిని హైదరాబాద్‌లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జలపాతాలకు కొలువలేదన్నారు. పర్యాటకంగా అభివృద్ధి చెందడానికి చాలా అవకాశాలు ఉన్నాయన్నారు. మీ పర్యాటక అభివృద్ధి సంస్థ నుంచి వీలైనంత ఎక్కువ నిధులు మంజూరు చేసి జిల్లా పర్యాటక అభివృద్ధికి సహకరించాలన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి రావాలని పటేల్ రమేష్ రెడ్డిని కోరారు.

ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని జామడ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బోధించి, బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు సీహెచ్ నెహ్రూ, పీడీ విశ్వనాథ్, కైలాస్, శివాజీ, సుస్మిత, శంకర్, పుష్పలత, చంపావతిలను జిల్లా సార్మేడి దుర్గు పటేల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చౌహాన్ వందన శాలువాతో సన్మానించారు. పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యనందించి, విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ఆర్.ప్రమీల, ఆర్.శైలేందర్, తుకారాం, గోవింద్‌రావ్, గంగాధర్, హీరామన్, రవీందర్, రజనీకాంత్, కల్పన ముక్త, మల్కు, రాజ్యలక్ష్మి ఉన్నారు.

సూర్యపేట్‌లో కొండ చిలువ కలకలం

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని వాయిపేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని సూర్యపేట్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి కొండచిలువ కలకలం సృష్టించింది. దుర్వ పోతారెడ్డి అనే గిరిజన వ్యక్తి ఇంట్లో అందరు పడుకొని ఉన్న సమయంలో ఒక్కసారిగా శబ్దం రావడంతో ఉలిక్కి పడి బయటికి వెళ్లి చూడటంతో ఇంటి ఆవరణలో కొండ చిలువ ఉండటంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. దీంతో గ్రామస్తులకు సమాచారం అందజేశారు. గ్రామస్తులంతా భయపడి ఏమి చేయాలో తోచక కర్రలతో కొట్టి చంపేశారు. ఎవరికి అపాయం కలుగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

11

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కుమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం | 30 ఆగస్టు, 2024 | www.navatelangana.com

తెలుగు భాష తల్లి లాంటిది

నవతెలంగాణ-ఆసిఫాబాద్



తెలుగు భాష తల్లి లాంటిదని చైతన్య కళాశాల కరస్పాండెంట్ రాజశేఖర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కళాశాలలో గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాష పండితులను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌తో కలిసి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు భాష తల్లి లాంటిదన్నారు. భాషను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూడా ప్రభుత్వం భాషకు ప్రాధాన్యత ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

నవతెలంగాణ- వాంకిడి



మండలంలోని బంబారా గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై, చేతులు శుభ్రపరిచే విధానం గురించి అవగాహన కల్పించారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, జ్వరంతో బాధపడుతున్న ముగ్గురు విద్యార్థుల రక్త నమూనాలు సేకరించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సునంద, లక్ష్మి, ఆశా, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసుల సంక్షేమానికి భీంరావ్ కృషి ఏనలేనిది

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆదివాసుల సంక్షేమం కోసం కృషి చేసిన గొప్ప నాయకుడు కొట్నాక భీమ్‌రావ్ అని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్ పార్క్‌లో గురువారం నిర్వహించిన భీమ్‌రావు 24వ వర్ధంతి వేడుకలకు అదనపు కలెక్టర్ దీపక్ తివారి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు సరస్వతిలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ జాతీ మొదటితరం రాజకీయ నాయకుడు ఆదివాసీ జాతిపిత నిలిచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారన్నారు. నాయకులు సరస్వతి మాట్లాడుతూ ప్రజలకు ఎన్నో సేవలు అందించి ప్రజల మన్ననలు అందుకున్నారని, ఆనాటి కాలంలోనే ఆయన ఆదివాసీ జాతి ఉపాధి అవకాశలకై, చట్టాలను తయారు చేయించడంలో ఆద్యుడయ్యారన్నారు. పలుమార్లు ఎమ్మెల్యే, మంత్రి హోదాలో ఉన్న ఆ సమయంలో ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు పరితపించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీపాద రావు వర్ధంతి వేడుకలు అధికారికంగా నిర్వహించి ఆదివాసీ నాయకుడు భీమ్ రావు వర్ధంతి వేడుకలు నిర్వహించకపోవడం ఆదివాసులను అవమానించడమేనని అన్నారు. ప్రభుత్వం వేడుకలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ లోకేశ్వరరావు, పార్టీ యువ నాయకుడు సాయినాథ్, మండల అధ్యక్షుడు రవీందర్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గతేడాది మండలంలోని గుండి గ్రామానికి చెందిన గుబిడే ఉదయ్ కిరణ్ విద్యుద్ఘాతంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి విద్యుత్ శాఖ అధికారులు రూ.ఐదు లక్షల నష్టపరిహార చెక్కును మాజీ సర్పంచ్ జాబరి అరుణ రవీందర్ల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ డీఈఈ జీవరత్నం మాట్లాడుతూ గతేడాది గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్ విద్యుత్ షాక్ తగిలి చనిపోయాడని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు విచారణ జరిపామని తెలిపారు. విచారణ అనంతరం ఎన్పీడీసీఎల్ నుండి నష్టపరిహారం అందజేశామన్నారు. కార్యక్రమంలో ఏడీఈ వెంకటేశ్వర్లు, సిబ్బంది శ్రీనివాస్, నాయకులు రాజు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన ఉండాలి



నవతెలంగాణ-చింతలమానేపల్లి

విద్యార్థి దశ నుంచే చట్టాపై అవగాహన కలిగి ఉండాలని మహిళ ఎస్సై తిరుమల అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో కాగజ్‌నగర్ సబ్ డివిజన్ షీ టీం, జిల్లా భరోసా టీం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె బాలబాలికలకు గుడ్ టచ్, బ్యాట్ టచ్, ఫోక్సో చట్టం గురించి మరియు పోక్సో చట్టం ప్రకారం అమలులో ఉన్న శిక్షలు, బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి తెలియజేశారు. లైంగిక దాడి బాధితులు భరోసా సెంటర్‌ను ఎలా ఆశ్రయించాలి, వారికి అక్కడ లభించే సదుపాయాలు, సేవల గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జై రాజ్, ఏఎస్సై యాదవ్, షీ టీం, భరోసా టీం సిబ్బంది పాల్గొన్నారు.

శివ కేశవ ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలోని శివకేశవ ఆలయంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పవిత్రమైన శ్రావణమాసం చివరి గురువారం కావడంతో గ్రామ ప్రజల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ అధ్యక్షుడు గాదె ప్రవీణ్, భక్తులు పాల్గొని అన్నదాన ప్రసాదం స్వీకరించారు.

పెన్షన్ విద్రోహ దినం ధర్నా విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సెప్టెంబర్ 1న నిర్వహించే పెన్షన్ విద్రోహ దినోత్సవంలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ సంఘం సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి నాయిని శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్ రెడ్డి, మిర్యాల్కార్ శ్రీనివాస్ లు ఉమ్మడి ప్రకటనలో కోరారు. పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం ఉద్యోగ సంఘాలు చేస్తున్న ధర్నాలో భాగస్వాములు కావాలని కోరారు.

సమస్యల వలయంలో సిర్పూర్(టి)

- మండల కేంద్రంలో సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం



మిషన్ భగీరథ పైప్ లైన్ చెడిపోయిన వాల్

నవతెలంగాణ-సిర్పూర్(టి)

గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీ కాలం ముగిసిన నాటి నుంచి సిర్పూర్(టి) మండల కేంద్రంలో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. మండల కేంద్రంలో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు తలెత్తాయి. గత ప్రభుత్వ పరిపాలనలో అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రజలు తమ సమస్యలు నూతన ప్రభుత్వమైన పరిష్కారం చేయబోతుందని భావించారు. కాంగ్రెస్ పార్టీకి అధికార పగ్గాలు అప్పజెప్పితే ఎక్కడ వేసిన గొంగళి మాదిరిగానే మిగిలిపోయింది. సర్పంచుల పదవీకాలం ముగియడంతో సిర్పూర్ మండలంతో పాటు మండల కేంద్రంలో గ్రామాలలో చెత్తా చెదారం పేరుకుపోతోంది. ఈ సమస్యలపై సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పరిష్కరించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ఉదాహరణ మండల కేంద్రంలో నాలుగో వార్డులో గత 20 రోజుల నుండి తాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసిఫాబాద్ నుండి వచ్చే మిషన్ భగీరథ ప్రధాన పైపు లైన్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వాల్ చెడిపోయింది. అలాగే హెచ్‌పి పెట్రోల్ పంప్ సమీపంలో కల్వర్ట్‌లో ఉన్నటువంటి మిషన్ భగీరథ పైపు పగిలిపోవడంతో నాలుగో వార్డులో తాగునీటి కొరత ఏర్పడింది. ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోవడం లేదు. అలాగే పెట్ మోహల, స్థానిక వెంకటేశ్వర దేవాలయం, సాయిబాబా దేవాలయం మార్గమధ్యలో ఉన్న రోడ్డుపై వర్షం నీరు నిలిచి ఉండడంతో ఈ మార్గం గుండా ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి, బాలికల ప్రాథమిక పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పలు కాలనీలో ఉన్నటువంటి డ్రైనేజీ పూడిక తీయకపోవడంతో మురికి నీరు నిల్వ ఉండడంతో వీధుల్లో దుర్వాసన వెదజల్లుతోంది. ప్రతి సంవత్సరం వర్షాకాలం సీజన్లో డ్రైనేజీ లో ఉన్న మట్టిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లేవారు. గ్రామాలలో, మండల కేంద్రంలో పలు వీధులలో అపరిశుభ్రత కారణంగా విష జరాలు సోకుతున్నాయి. వర్షాకాలంలో పారిశుద్ధ్యం లోపించవద్దని జిల్లా అదనపు కలెక్టర్ గ్రామాల సందర్శన వచ్చినప్పుడు అధికారులకు సూచించినప్పటికీ ఆయన ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్యం, తాగునీరు కొరతనే కాకుండా పలు వీధులలో వీధిలైట్లు కూడా లేకుండా పోయాయని అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



వెంకటేశ్వర ఆలయం, సాయిబాబా ఆలయం ప్రధాన రోడ్డుపై నిలిచిన్న నీరు



వార సంతలో పేరుకుపోయిన చెత్తాచెదారం

సంఘాలను మభ్యపెట్టడం సరికాదు

- ఐక్యకార్యాచరణ కమిటీ నాయకుడు ఆడే ప్రకాష్
- సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దిన ధర్నాను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కెరమెరి

సీపీఎస్‌ను వ్యతిరేకిస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను మభ్య పెట్టడం సరికాదని ఉద్యోగ ఉపాధ్యాయ ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు ఆడే ప్రకాష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కలెక్టర్ కార్యాలయం ఎదుట సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండు దశాబ్దాలుగా సీపీఎస్‌ను వ్యతిరేకిస్తూ ఉద్యమాలు జరుగుతున్న ప్రభుత్వ పరంగా ఎలాంటి చలనం లేకపోవడం విడ్డూర మన్నారు. సీపీఎస్‌ను ఎలక్షన్ ఎజెండాగా మాత్రమే భావిస్తూ, ఉద్యోగ ఉపాధ్యాయులను మభ్యపెడుతూ సమస్యను సాగదీయడం పట్ల జేఏసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుందని తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేసే వరకు పోరాటం ఆగదన్నారు. సెప్టెంబర్ 1న నిర్వహించే పెన్షన్ విద్రోహ దిన ధర్నాలో ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు చంద్రశేఖర్ టేకం భాస్కర్, విద్యాసాగర్, యాదవ్, రవి, సమ్మయ్య, దల్లాల్ సంతోష్, మొయినోద్దీన్, విఠోబా, గోపాల్, తుకారం, అశ్విన్, బాలకృష్ణ, దేవయాని, మౌనిక, దివ్య పాల్గొన్నారు.

బెజ్జూర్ : సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయాలని జేఏసీ కమిటీ నాయకులు అబ్దుల్ ఖమర్ కోరారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానం అమలులోకి తీసుకు రావాలన్నారు. కార్యక్రమములో బెజ్జూర్ మండల ఎంపీడీఓ బీ.గౌరీ శంకర్, పంచాయత్ కార్యదర్శి మిన్‌హాజ్, ధర్మయ్య, ఉపాధ్యాయులు సంతోష్, జర్పుల శ్యామ్, కవిత, శ్రీలత, తిరుపతి, ముఖుంద్, విజయ్, రఘునాథ్, విష్ణు, బాబా తాజుద్దీన్, జుమిడి వసంత్ పాల్గొన్నారు.



కెరమెరి : మాట్లాడుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ నాయకులు

సిర్పూర్(టి) : ఉద్యోగ ,ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న కుమురం భీం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని జేఏసీ సభ్యులు కోరారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ సభ్యులు పి.సదాశివుడు, హరీష్, పురుషోత్తం, శ్రీనివాస్ గౌడ్, వెంకటరమణ, సుధాకర్ బాబు, రామ్మోహన్, రవికుమార్, దేవరావు, నగేష్, సంతోష్, ఆఫీసుద్దీన్, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రుణమాఫీ కొందరికి కాదు..అందరికీ చేయాలి



ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

- ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు
- పీఏసీఎస్‌లో రూ.కోట్ల అవినీతి
- అవినీతిపై వెంటనే విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-బెజ్జూర్

రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని రుణమాఫీ కొందరికే కాదు అందరికీ చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో సహకార సంఘం కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పాల్గొని మాట్లాడారు. బెజ్జూర్ సహకార సంఘం కార్యాలయంలో రూ.పది కోట్ల అవినీతి, అక్రమాలు జరిగాయని సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రుణాలు తీసుకొని మరణించిన రైతులకు రుణాలు ఎలా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. రైతులకు న్యాయం అయ్యేంతవరకు పోరాటం చేస్తామన్నారు. బెజ్జూర్ కోపరేటివ్ సొసైటీలో డిపాజిట్ చేద్దామని రైతులు వస్తే, ప్రయివేట్ ఆదర్శ కోపరేటివ్ సొసైటీలో డిపాజిట్లు చేయించి రైతులను మోసం చేశారని ఆరోపించారు. రైతుల మోసాలపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. జిల్లాలోని బెజ్జూరు, దహెగాం, రెబ్బెన సొసైటీలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఏకకాలంలో రూ.2 లక్షల రుణాలను మాఫీ చేయాలని, రేషన్ కార్డు లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్, మండల అధ్యక్షులు ఉమ్మెర బాలకృష్ణ, జూన్గారి మధుకర్, నాయకులు వశీఖాన్, తేలి బాపు, తాళ్లరామయ్య, మోహన్, సామల తిరుపతి, దిగంబర్, చప్పిడి సత్యనారాయణ పాల్గొన్నారు.

కార్మికులకు పెండింగ్ బిల్లులను చెల్లించాలి

నవతెలంగాణ-బెజ్జూర్

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఆ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెలిశాల కృష్ణమాచారి అన్నారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ మండల కమిటీ పున:నిర్మాణం నూతనంగా సభ్యుల ఎన్నిక మండల కేంద్రంలో రైతు వేదికలో జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులు వెలిశాల కృష్ణమాచారి, అధ్యక్షులుగా బాయక్క, కార్యదర్శిగా సువర్ణ, గౌరవ అధ్యక్షులుగా కలక్క, సహాయక కార్యదర్శిగా శారదా, కోశాధికారిగా సునీత ఉపాధ్యక్షులుగా ఎర్మ విజయ, పెరుమండ్ల లక్ష్మీ, కోడెల పద్మా కమిటీ సభ్యులుగా నికాడే అమృతా, యశోద, గంగామని ఎన్నికయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను స్వచ్ఛంద సేవా సంస్థకు అప్పగించవద్దని, పెండింగ్లో ఉన్న అల్పాహారం బిల్లులు, గౌరవ వేతనం, గుడ్ల బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో కార్మికులకు ప్రకటించిన రూ.పదివేల వేతనం వెంటనే చెల్లింపులు చేయ్యాలన్నారు.



పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే
- ఎన్నికల కమిషనర్ వీసిలో వెల్లడి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే వెల్లడించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీఓలు లోకేశ్వరరావు, కాసబోయిన సురేష్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 335 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఎలాంటి తప్పులు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకుంటామని, సెప్టెంబర్ 6న గ్రామాలలో ప్రకటించడం జరుగుతుందని, ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో 3 విడతలుగా ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నామన్నారు. నిర్వహణలో భాగంగా 20 శాతం అదనంగా పోలింగ్ సిబ్బందిని నియమించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాలను గుర్తించడంతో పాటు సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి అందుబాటులో ఉండే విధంగా పర్యవేక్షిస్తామని, స్టేజ్ 1, 2 అధికారులకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శిక్షణ ఇస్తామన్నారు. గ్రామ పంచాయతీల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్ పాల్గొన్నారు.

కార్మిక, ప్రజా సమస్యలను సింగరేణి పరిష్కరించాలి



నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి కార్మిక కుటుంబాలు నివసిస్తున్న టౌన్‌షిప్‌లో వసతులను కల్పించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అంజనేయులు గౌడ్ అన్నారు. గురువారం జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో దోమలు, పందులు విజృంభన ఎక్కువగా ఉందన్నారు. డ్రైనేజీలో స్ప్రే, దోమల నివారణకు పాగ్ చేయకపోవడంతో డెంగ్యూ, టైఫాయిడ్. మలేరియా వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. శుద్ధమైన తాగునీటి కోసం ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి నీటిని సరఫరా చేయాలన్నారు. సమస్యలను పరిష్కరించాలని నిర్లక్ష్యం వహిస్తే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సెప్టెంబర్ 9న డీఎడ్ పరీక్ష ఫీజు చివరి తేదీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

డీఎడ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు నవంబర్‌లో జరగనున్న పరీక్షలకు సంబంధించి పరీక్ష ఫీజులు సెప్టెంబర్ 9లోపు ఆయా కళాశాలలో చెల్లించాలని జిల్లా విద్యాధికారి అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రూ.50 ఆలస్య రుసుముతో అదే నెల 19లోపు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

శ్రమదానం చేసి.. గుంతలు పూడ్చి..



నవతెలంగాణ-కౌటాల

శ్రమదానం చేసి రోడ్డుపై గుంతలు యువకులు పూడ్చారు. గురువారం మండలంలోని వీర్దండి గ్రామ సమీపంలో రోడ్డు గుంతల మయంగా మారింది. పలుమార్లు అధికారులు, ఎమ్మెల్యేకు విన్నవించిన ఫలితం లేకపోవడంతో గ్రామస్తులు శ్రమదానం చేసి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చారు. బీఆర్ఎస్ నాయకులు నాగపురి బండు పటేల్ మాట్లాడుతూ రోడ్డుపై నడవడానికి వీలు లేకుండా గుంతలున్నాయన్నారు. కనీసం రోడ్లను మరమ్మత్తు చేయకపోవడం ఎమ్మెల్యే చేతగాని పాలనకు అద్దం పడుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగపురే బండు పటేల్, వీర్దండి యువకులు సిడాం సాగర్, మదపతి శ్రీధర్, ఆలమ్ తరుణ్, సిడాం సచిన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోవ లక్ష్మికి తీవ్ర అస్వస్థత

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మూడు రోజుల నుండి తీవ్ర జ్వరంతో బాధపడుతూ జిల్లా కేంద్రంలోని తన నివాసంలోనే చికిత్స తీసుకుంటున్నారు. గురువారం ఇంజక్షన్లలో భాగంగా ఇంజక్షన్ వేయగా అది వికటించడంతో శ్వాస తీవ్ర ఇబ్బందిగా మారినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదే క్రమంలో బీపీ, షుగర్ లెవెల్స్ పెరగడంతో వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్చి అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం ఆక్సిజన్ ఏర్పాటు చేసి హైదరాబాద్‌కు తరలించారు. జిల్లా కేంద్రంలోని ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యేను మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా నాయకురాలు సరస్వతి ఇతర నాయకులు పరామర్శించగా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రయివేట్ ఆస్పత్రి సిబ్బందికి ఆదేశించారు.

పాఠశాలకు రెండు బీరువాలు అందజేత

నవతెలంగాణ-లక్షెట్టిపేట



పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలురలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న ఎస్. సువర్ణ పాఠశాలకు రెండు బీరువాలు విరాళంగా ఇచ్చారు. తన కుమారుని వివాహ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలకు తన కుటుంబ సభ్యులతో కలిసి వాటిని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ సునంద మాట్లాడుతూ పాఠశాలకు రెండు బీరువాలు ఇవ్వడం సంతోషంగా ఉందని, ఇక ముందు కూడా పాఠశాల అభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరు తనవంతుగా సాయం అందించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ

నవతెలంగాణ-జన్నారం



అప్రమత్తతతో అగ్ని ప్రమాదాలు నివారించుకోవచ్చని మండల అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని కలమడుగు జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అగ్నిమాపకాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ముందుగా అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలన్నారు. తమ సిబ్బందితో ప్రమాదం జరిగిన చోటుకు వచ్చి సాధ్యమైనంత వరకు ప్రమాదాన్ని అరికడతామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాల్లో రాణించి ఉన్నత స్థాయిలో నిలవాలి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-మంచిర్యాల

ప్రభుత్వం క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ అనేక విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన క్రీడా పోటీలకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యానచంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలో రాణించి ఉన్నత స్థాయిలో నిలవాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం కలుగుతాయని, విద్యపై ఏకాగ్రత పెరుగుతుందని, స్నేహభావం పెంపొందుతుందన్నారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని, జీవితంలో ఎంచుకున్న లక్ష్యాలను సాధించడంలో దోహదపడుతాయని తెలిపారు. ఆటల్లో గెలుపు, ఓటములు సహజమని, వీటిని సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తితో నిజ జీవితంలో ముందుకెళ్లాలన్నారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలలో ఖోఖో, బాక్సింగ్‌లలో ఈ పాఠశాల నుండి ఇద్దరు బాలికలు పాల్గొని తమ ప్రతిభ కనబరిచారని, ఇదే స్ఫూర్తితో మరింత మంది క్రీడా రంగంలో రాణించే విధంగా ప్రోత్సహించాలన్నారు. విద్యాలయంలో ప్రేరణ ఉత్సవ్, పుస్తకోపహార్, పర్యావరణ దినోత్సవం, అంతర్జాతీయ యోగా దినోత్సవం తదితర అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధికారులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ స్మార్ట్ పాఠశాలలో...

పట్టణంలోని ఆల్ఫోర్స్ స్మార్ట్ పాఠశాలలో క్రీడ దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. ముందుగా ధ్యాన్‌చంద్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కబడ్డీ, ఖోఖో, చేస్, పరుగు పందెం, క్యారం ఆటలు ఆడించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇందులో విద్య సంస్థల అధినేత నరేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

వేమనపల్లి : జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు గిరిధర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి మల్లేష్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ రమేష్, ఎస్ఐ శ్యామ్ పటేల్ హాజరయ్యారు. ముందుగా విద్యార్థులు అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మంచిర్యాల : మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల : అల్ఫోర్స్ స్మార్ట్ స్కూల్లో ఆటలు ఆడుతున్న విద్యార్థులు



వేమనపల్లి : మాట్లాడుతున్న తహసీల్దార్ దాసరి మల్లేష్

రహదారిపై గుంతలు పూడ్చాలని ఆందోళన



నవతెలంగాణ-కాసిపేట

మండలం కొండాపూర్ యాపలోని రహదారిపై గుంతలు పూడ్చాలని, రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని ఆదివాసీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. రహదారి పూర్తిగా పడవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు పక్కన డ్రైనేజీలను ఆక్రమించి కట్టడాలు చేపట్టడంతో వర్షపు నీరు డ్రైనేజీ నుంచి వెళ్లకుండా రోడ్లపైనే నిలుస్తున్నాయన్నారు. వారం రోజుల్లో సమస్య పరిష్కరించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ధర్నా చేస్తున్న ఆదివాసీ, ప్రజా సంఘాల నాయకులకు పోలీసులు నచ్చ చెప్పడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో నాయకపోడ్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, సామాజిక చైతన్య వేదిక సలహాదారులు మద్దివేణి చిన్న భీమయ్య, మండల అధ్యక్షులు పల్లె మల్లయ్య, ఆదివాసీ సేన మండల గౌరవాధ్యక్షులు మడావి గంగారాం, అధ్యక్షులు మడావి వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం శంకర్, నాయకపోడ్ సంఘం కార్యదర్శి మంగ శ్రీకాంత్, సిడాం శంకర్, సిడాం రాందాస్, లావుడ్య నవీన్, ఆత్రం మహేష్, తరుణ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి



నవతెలంగాణ-వేమనపల్లి

ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని డీఈఓ యాదయ్య అన్నారు. మండలంలోని క్యాతనపల్లి, కల్మల్‌పేట్, ముల్కల్‌పేట్, ఎస్టీ కాలనీలోని పాఠశాలలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు సమయానికి హాజరు కాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకున్నారు. క్యాతన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు సునీల్ కుమార్ సమయానికి పాఠశాలకు రానందున సస్పెండ్ చేశారు. అదే పాఠశాలకు చెందిన మరో ఉపాధ్యాయురాలికి షోకాజ్ నోటీస్ ఇచ్చారు. అనంతరం ముల్కలపేట ప్రాథమిక పాఠశాలను సదర్శించి ఆలస్యంగా వచ్చిన ఉపాధ్యాయురాలు డి.కవితకు షోకాజ్ నోటీసులిచ్చారు. పాఠశాలలలో పలు రికార్డ్స్ పరిశీలించి, విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట సెక్టోరియల్ అధికారి కే.చౌదరి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.గిరిధర్ రెడ్డి, సీఆర్పీలు వెంకటేష్, అశోక్ ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



నవతెలంగాణ-నస్పూర్

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సన్నద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్, పంచాయతీరాజ్ కమిషనర్ అనితతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, 3 దశలలో గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలు, తరువాత పురపాలక సంఘాల ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని, సెప్టెంబర్ 6న ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువరించి అభ్యంతరాలు స్వీకరించాలని, క్షుణ్ణంగా పరిశీలించి తుది ఓటరు జాబితా సెప్టెంబర్ 21న విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఏవైన మార్పులు, చేర్పులకు సంబంధించిన అభ్యర్థనలు వస్తే వాటిని పరిశీలించి ఓటరు జాబితాలో చేర్చే అధికారం కేవలం ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు మాత్రమే ఉంటుందని, ఏ చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేకుండా స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకుంటామని, నిర్వహణలో భాగంగా అదనపు పోలింగ్ సిబ్బందిని నియమించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాలను గుర్తించడంతో పాటు సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి అందుబాటులో ఉండే విధంగా పర్యవేక్షిస్తామని, అధికారులు, సిబ్బందికి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ పంచాయతీల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వి.రాములు, భూ సేకరణ ప్రత్యేక అధికారి చంద్రకళ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమి పేరుతో వెట్టిచాకిరి



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి యాజమాన్యం జన్మభూమి పేరుతో కార్మికులను వెట్టిచాకిరి చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా అన్నారు. ఆర్కే న్యూ టెక్ గని కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ జన్మభూమి చేసిన కార్మికులను వర్క్ నామ్స్ ప్రకారం పనులు చేయాలని యాజమాన్యం ఒత్తిడి చేస్తుందన్నారు. సింగరేణి యాజమాన్యం అవసరాల నిమిత్తం అండర్ గ్రౌండ్‌లో పనిచేసే కార్మికులను సర్ఫేస్‌లో యాజమాన్యం ఉపయోగించుకుంటే వారికి అండర్ గ్రౌండ్ అలవెన్స్ మినహాయింపు ఇవ్వొద్దని ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు 2008లో యాజమాన్యంతో ఒప్పందం జరిగిందని, కానీ నేడు యాజమాన్యం ఆ సర్క్యులర్‌ను తుంగలో తొక్కి అండర్ గ్రౌండ్ అలవెన్సును మినహాయిస్తుందన్నారు. యాజమాన్యం నాణ్యమైన పనిముట్లను అందించడంలో విఫలమవుతుందన్నారు. అనంతరం గనిలోని సమస్యలను గని మేనేజర్ దృష్టికి తీసువెళ్లాగా సానుకూలంగా స్పందించి పరిష్కారానికి హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ ఆర్గనైజేషన్ కార్యదర్శి సంపత్, ఫిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఫిట్ సహాయ కార్యదర్శి మర్రి సందీప్, నాయకులు అక్రమ్ పాషా, సిద్ధం అజయ్, కర్ర వెంకటేశం, శ్రీనివాస్, మోతే నారాయణ, షాకీర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నిరంతరాయంగా పారిశుధ్య పనులు కొనసాగాలి



నవతెలంగాణ-జైపూర్

గ్రామ పంచాయతీ పరిధిలో నిరంతరాయంగా పారిశుధ్య పనులు కొనసాగాలని మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు సూచించారు. మొబైల్ యాప్ తనిఖీలో భాగంగా గురువారం నర్సింగాపూర్ గ్రామాన్ని సందర్శించి పారిశుధ్య పనుల నిర్వాహణ తీరును పరిశీలించారు. ప్రతి రోజు అంతర్గత రోడ్లు శుభ్రం చేయడంతో పాటు డ్రైనేజీల్లో మురుగు నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలు కన్పించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీ పరిధిలో వారంలో ఒక రోజు నీటి పాత్రలను ఆరబెట్టుకోవాలన్నారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులపై గ్రామీణులకు అవగాహణ కల్పించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా చూడాలన్నారు. నర్సరీల్లో పెంచుతున్న మొక్కలకు ఎప్పటికప్పుడు నీటిని అందించాలని సూచించారు. సెగ్రిగేషన్ షెడ్ సందర్శించిన ఆయన కంపోస్ట్ పిట్‌లో ఎరువు తయారి విధానాన్ని పరిశీలించి తగు విధంగా వినియోగించుకోవాలని తెలిపారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం



పీహెచ్‌సీ భవన నిర్మాణానికి శంకు స్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వివేక్, కలెక్టర్

నవతెలంగాణ-జైపూర్

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి గురువారం భీమారం మండల కేంద్రంలో రూ. 43 లక్షలతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గానికి సంబంధించి రెండు పీహెచ్‌సీలు, ఒక సబ్ సెంటర్ మంజూరు చేస్తూ నిదులు విడుదల చేసిందన్నారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య కేంద్రాల ద్వార ప్రజలకు వైద్య సేవలు అందనున్నాయని తెలిపారు.

జైపూర్‌లో..

జైపూర్ మండలం వేలాల గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రానికి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. మొదటి సారి వేలాల గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ కుమార్ దీపక్‌ను కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సన్మానించారు. అనంతరం గంగిపల్లి గ్రామాన్ని సందర్శించి ప్రమాదంలో గాయపడిన మాజీ సర్పంచ్ లింగారెడి కుమారుడిని పరమార్శించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు, కుందారం పీహెచ్‌సీ వైద్యురాలు శ్రావ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విద్యాసాగర్ పాల్గొన్నారు.

సింగరేణి లాభాల్లో 35 శాతం వాటా ఇవ్వాలి

నవతెలంగాణ-జైపూర్

2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ సాధించిన లాభాలు ప్రకటించడంతో పాటు కార్మికులకు సంబంధించిన 35 శాతం వాట వెంటనే చెల్లించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి అంబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇందారం-1ఏ గని కార్మికులతో కలిసి గురువారం గని మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. గని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మాట్లాడుతూ బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియ రద్దు చేసి తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలన్నారు. సింగరేణి కార్మికులు సొంతింటి పథకం అమలు చేయాలని, సింగరేణికి రావల్సిన రూ.29 వేల కోట్లకు పైగా ఉన్న బకాయిలను వెంటనే రాబట్టాలన్నారు. మారు పేర్ల మార్పిడి సమస్యను పరిష్కరించాలని, పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్‌ను కార్మికుల తరపున సింగరేణి యాజమాన్యం చెల్లించాలని డిమాండ్ చేశారు. వరుసగా జరుగుతున్న ప్రమాదాలపై ఉన్నత స్థాయిలో విచారణ జరిపించాలని, 2021-22 సంవత్సరానికి 0.1 శాతం తక్కువగా కట్టిన సీఎంపీఎఫ్ వడ్డీ కట్టించాలని, సీఎంపీఎఫ్ పెన్షన్ లెక్కల్లో జరిగిన తప్పులను సరి చేసి ఆన్‌లైన్ చేయాలన్నారు. ఈపీ ఆపరేటర్లకు ఇతర కార్మికులకు రావల్సిన ప్రమోషన్లను బ్యాక్ డేట్‌తో వర్తింపజేయాలని, 11వ వేజ్‌బోర్డు జీతం ప్రకారం పెన్షన్, గ్రాట్యూటీ రివీజన్ చేసి వెంటనే చెల్లించాలన్నారు. మైన్స్, డిపార్ట్‌మెంట్లలో పని చేసే కార్మికులకు ఎన్-1 రద్దు చేసి ఫ్లేడే, పీహెచ్‌డీలు కల్పించాలని డిమాండ్ చేశారు. మెజార్టీ ఓట్లు వచ్చిన సంఘానికి రెండు సంవత్సరాల కాల పరిమితితో గుర్తింపు పత్రం ఇవ్వాలని, అప్పటి వరకు అన్ని కార్మిక సంఘాలకు సమాన స్థానం కల్పించాలన్నారు. అదేవిధంగా స్ట్రక్చర్ సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు కిషన్ రెడ్డి, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి నవీన్, గోడకుంట శంకర్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



గని మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



రుణమాఫీలో రేషన్ కార్డు లేని కుటుంబాల సర్వే

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కవ్వాల గ్రామంలో గురువారం రుణమాఫీ పథకంలో రేషన్ కార్డు లేని రైతులకు కుటుంబ సభ్యుల ధృవీకరణపై మండల వ్యవసాయ అధికారి సంగీత సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ కార్డు లేని రైతులకు మాత్రమే ప్రస్తుతం సర్వే నిర్వహించి ప్రత్యేకంగా ప్రభుత్వం ఇచ్చిన యాప్‌లో లైవ్ ఫోటో తీసి అప్‌లోడ్ చేస్తున్నామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందులో వ్యవసాయ విస్తరణ అధికారి ఆక్రముల్ల, కవ్వాల రైతులు సక్రు నాయక్, కలిరాం, బానావత్ రమేష్, మహేముద్, సతన్న పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
13
ఆదిలాబాద్
శుక్రవారం | 30 ఆగస్టు, 2024 | www.navatelangana.com

పీహెచ్‌సీని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బెజ్జూర్

మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జ్వర బాధితులను పరామర్శించి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ దవాఖనాల్లో ఎక్కువ డెలివరీలు జరిగేట్టు చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్, సిబ్బందిని ఆదేశించారు. వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబుతున్న నేపథ్యంలో అవగాహన కల్పించడంతో పాటు వైద్య శిబిరాలను నిర్వహించాలని సూచించారు. పీహెచ్‌సీ సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, ఓబీసీ మోర్చ అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ, మండల అధ్యక్షులు ఉమ్మెర బాలకృష్ణ, జాడి దిగంబర్, జునగరి మధుకర్, మాజీ జడ్పీటీసీ ఎల్ములె మల్లయ్య, మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్, మాజీ వైస్ ఎంపీపీ తాళ్ళ రామయ్య పాల్గొన్నారు.

ఏఈఓ సేవలు ప్రశంసనీయం

నవతెలంగాణ-ముధోల్

మండలంలోని బ్రహ్మాన్‌గావ్ క్లస్టర్ పరిధిలో పనిచేసిన ఏఈఓ రిషికేష్ గత ఆరు సంవత్సరాలుగా చేసిన సేవలు ప్రశంసనీయమని బోరిగాం మాజీ సర్పంచ్ అమృతమురళి అన్నారు. మండలంలోని బోరిగాం గ్రామంలో గురువారం ఏఈఓ రిషికేష్ బదిలీపై వెళుతుండటంతో మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ, సలహాలు, సూచనలు, తగు సమయంలో తెలియజేశారని పేర్కొన్నారు. ఉద్యోగులకు బదిలీలు సహజమేనని అన్నారు. రైతులు చేసిన సేవలు ఎప్పుడు గుర్తు ఉంచుకుంటారని అన్నారు. రైతుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ అర్గుల సాయన్న, నాయకులు గైని భోజన్న, విఠల్ కాంబ్లే, లక్ష్మణ్, పీరాజి, సాయికిరణ్, గంగాధర్, లింగం, హన్మండ్లు, అనిల్, అంజయ్య, వీడీసీ సభ్యులు, రైతులు, యువకులు పాల్గొన్నారు.

విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని పెట్టాలి



నవతెలంగాణ-తాంసి

విద్యార్థులకు విద్యతో పాటు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాన్ని పెట్టాలని ఆర్డీఓ వినోద్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. గురువారం కప్పర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తహసీల్దార్‌తో కలిసి సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న బోధన, మధ్యాహ్న భోజన పథకం అమలు పనితీరును పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలనే సంకల్పంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాన్ని పెట్టాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చి శ్రద్ధతో చదువుకోవాలని చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సంతోష్, జూనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

వాహనానికి పత్రాలు కలిగి ఉండాలి



నవతెలంగాణ-నార్నూర్

వాహనదారులు వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని సీఐ రహీమ్ పాషా సూచించారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించి, అవగాహన కల్పించారు. ప్రయాణికులతో మర్యాదగా నడుచుకొని వాహనానికి సంబంధించిన, డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు ఉంచుకోవాలన్నారు. డ్రైవింగ్ చేసేటపుడు మద్యం తాగకూడదన్నారు. మండలంలోని పలు చోట్ల రోడ్లు అధ్వానంగా ఉండటంతో జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలన్నారు. ప్రతి ఆటోకు జీపీఎస్ క్యూఆర్ కోడ్ తప్పకుండా ఉండాలని సూచించారు. అవగాహన సదస్సులో మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్, నాయకులు షేక్ దాదేఅలీ, ఆటో యునియన్ ప్రెసిడెంట్ ఫేరోజ్, చోటు, అహ్మద్ ఆటో డ్రైవర్లు ఉన్నారు.

గోవధశాలకు అనుమతులు ఇవ్వొద్దు

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని చించోలి(బి) గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న గోవదశాలకు అనుమతి ఇవ్వొద్దని మండలానికి చెందిన అఖిల పక్ష నాయకులు గురువారం అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కల్యాణిలకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలోని గోవదశాలను మా మండలానికి తేవాడన్ని తీవ్రంగా ఖండించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వొద్దని, గోవదశాల అనుమతులు నిలిపివేసేవరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. లేనియెడల సారంగాపూర్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలతో ధర్నా కార్యక్రమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ అసోసియేషన్ ఎన్నిక

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ అసోసియేషన్ (జీజేసీపీఏ) జిల్లా నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జాదవ్ గణేష్, ప్రధాన కార్యదర్శిగా కోవ విఠల్, ఉపాధ్యక్షుడిగా బి.శంకర్, జాయింట్ సెక్రటరీగా సూర్యప్రకాష్, కోశాధికారిగా సునీల్, ఎన్నికల కమిషన్ సభ్యుడిగా భగవాండ్లు, శ్రీనివాస్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను డీఐఈఓ రవీందర్ కుమార్ ఆయన కార్యాలయంలో వారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

చైర్మన్‌ను కలిసిన డీఈ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హైదరాబాద్ జీహెచ్ఎంసీలో విధులు నిర్వహించి, ఆదిలాబాద్ మున్సిపాలిటీకి బదిలీపై వచ్చిన డీఈ కార్తీక్ గురువారం మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్‌ను శాంతినగర్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. పలు అంశాలపై చర్చించారు. ఆయన వెంట డీఈ తిరుపతి, అశోక్ స్వామి, కొండ గణేష్, దమ్మపాల్, సంజయ్ ఉన్నారు.

అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించాలి

నవతెలంగాణ-ఉట్నూర్

అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించాలని జిల్లా సంక్షేమ అధికారి సబిత అన్నారు. గురువారం ఐటీడీఏ కార్యాలయంలో అంగన్‌వాడీ సమావేశాన్ని ఏర్పర్చారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు మీటింగ్‌లో ఎస్ఎస్ఎఫ్‌పీ కార్యక్రమంలో పిల్లల పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు సమయపాలనను పాటించాలని కోరారు. సీడీపీఓ అనుమతి లేకుండా పాఠశాలకు గైర్హాజరు అయితే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రత్నమాల, కవిత, ప్రమీల పాల్గొన్నారు.



క్రీడలతో మానసిక, శారీరక అభివృద్ధి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే
- ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



క్రీడలతో మానసిక శారీరక అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే తెలిపారు. జాతీయ క్రీడ దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జిల్లా క్రీడల అధికారి రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన పలు క్రీడల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. భారత జాతి గర్వపడేలా ప్రపంచానికి క్రీడల్లో భారత దేశ శక్తిని చాటిన ధ్యాన్‌చంద్ ఆదర్శంగా క్రీడాకారులు ముందుకు సాగాలన్నారు. క్రీడల్లో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో క్రికెట్

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ క్రీడా మైదానంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ దీపక్ తివారి, జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్‌తో కలిసి స్వయంగా క్రికెట్ ఆడారు. అంతకు ముందు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేశారు. కలెక్టరేట్ కార్యాలయం టీం తరపున కలెక్టర్, అదనపు కలెక్టర్ పాల్గొనగా, పోలీస్ టీం తరపున ఎస్పీ, ఉపాధ్యాయ టీంకు జిల్లా డీఎఫ్ఓ ప్రాతినిధ్యం వహించారు. ఉద్యోగ పని ఒత్తిడి నుండి కొంత విరమణ లభించడంతో పాటు క్రీడలతో ఆరోగ్యం మెరుగవుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ లోకేశ్వరరావు, డీఎస్పీ సదయ్య, సీఐలు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తామని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా క్రీడాకారులను ప్రోత్సహిస్తామని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే పాయల శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం స్టేడియంలోని మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి, ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. హాకీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో కళాకారుల ఆటపాటల మధ్య ర్యాలీ నిర్వహించగా అందులో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆ తర్వాత క్రీడల్లో రాణిస్తున్న క్రీడాకారులతో పాటు వారిని ప్రోత్సహిస్తున్న కోచ్‌లకు షీల్డ్‌లను అందజేసి అభినందించారు. క్రీడా ప్రాంగణం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించి, అత్యుత్తమ ప్రతిభ కనబర్చేలా సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని వసతులను సద్వినియోగం చేసుకుని, క్రీడల్లో రాణించాలన్నారు. ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి అవిశ్రాంతంగా, అలుపెరగకుండా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్‌రెడ్డి, డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, గిరిజన క్రీడలశాఖాధికారి పార్థసారథి, పట్టణ ప్రముఖులు, కోచ్‌లు, క్రీడాకారులు, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పీటీజీ బాలుర పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పరిసరాలు, రిజిస్టర్లు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పూర్తి స్థాయి సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి, మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ క్రమంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పాఠశాల తరగతి గదులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తిని నివారించేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. తాగునీరు, ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలని, ఆహారం తినే ముందు చేతులను శుభ్రపరచుకునేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొట్నాక్ భీంరావ్ అడుగు జాడల్లో నడవాలి

నవతెలంగాణ-ఉట్నూర్





కొట్నాక్ భీంరావు అడుగు జాడల్లో నడవాలని ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా, ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. గురువారం పట్టణంలో మాజీ మంత్రి కొట్నాక్ భీంరావు 22వర్ధంతిని ఆదివాసులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఆదివాసీ నాయకులు సాంప్రదాయ బద్ధంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొట్నాక భీంరావ్ ఆదివాసీ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఆదివాసుల అభివృద్ధి కోసం ఐటీడీఏ ఏర్పాటు అలాగే ఆశ్రమ పాఠశాలల ఏర్పాటుకు ఆయన చేసిన కృషిని ఎప్పటికీ ఆదివాసీ సమాజం మరువవదన్నారు. గిరిజన ప్రజలకు ఐటీడీఏ ద్వారా పింఛన్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ రెవెన్యూ శాఖల సంబంధించిన సమస్యలు పరిష్కరానికి త్వరితగతిన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఎస్టీ కమిషన్ సభ్యురాలు ఈశ్వరిబాయి, అదనపు జిల్లా వైద్యాధికారి కుడ్మెత మనోహర్, ఆత్రం భాస్కర్, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సమాయత్తం కావాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సమాయత్తం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి అన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈఓలు, డీపీఓలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ వచ్చే నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ముందుగా మూడు దశలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, అనంతరం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, చివరగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పకడ్బందీగా దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. అనంతరం కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఎస్ఆర్‌ను పకడ్బందీగా నిర్వహిస్తామని, పంచాయతీ కార్యాలయంలో ఎలక్షన్ సెల్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. తమరి సూచనలు, సలహాలు పాటించి తప్పిదాలు లేకుండా ఓటరు జాబితాను రూపొందిస్తామన్నారు. పోలింగ్ స్టేషన్, పోలింగ్ పర్సన్స్ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఇందులో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, జెడ్పీ సీఈఓ, డీపీఓ శ్రీలత పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఐకేపీ వీఓఏల ధర్నా

- న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని విజ్ఞప్తి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సమస్యలు పరిష్కరించాలని, న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ తెలంగాణ ఐకేపీ వీఓఏలు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. ర్యాలీగా తరలివచ్చి కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగులకు రూ.26వేల కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రూ.10లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. జీఓ నెంబర్ 58ను సవరించి, వీఓఏల రెన్యువల్ పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ సంఘం గ్రేడింగ్‌లతో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలను ఖాతాల్లో వేయాలన్నారు. అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలన్నారు. తదితర డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న, వీఓఏల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాజేష్, కార్యదర్శి దత్తు, కోశాధికారి భూపతిరాజ, సలహాదారు అరుణ్, సహ కార్యదర్శి ఫేరోజ్ ఖాన్, వీఓఏలు పాల్గొన్నారు.

మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన డీసీసీ అధ్యక్షులు

నవతెలంగాణ-నిర్మల్



తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ కొత్వాల్ ఒబేదుల్లాని గురువారం డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒబేదుల్లా శ్రీహరిరావుని శాలువతో సన్మానించారు. డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు, ఒబేదుల్లా మంచి మిత్రులు కాగా ఎల్ఎల్‌బి చదివిన సమయంలో అప్పటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. శ్రీహరిరావుతో పాటు నాయకులు సభకలీం, నగేష్‌రెడ్డి, కడెం ఎంపీపీ అలెగ్జాండర్ మజర్, స్వర్ణ, ఆది, ఉస్మాన్ ఖాన్, జీషాన్ ఉన్నారు.

విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-బోథ్

మండలంలోని సొనాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు క్యారంబోర్డ్ చెస్‌లను పంపిణీ చేశారు. అలాగే సొనాల గ్రామానికి చెందిన యువజన శక్తి యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ నెట్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఆటలకు సైతం కొంత సమయాన్ని కేటాయించుకొని, మంచి క్రీడాకారులుగా ఎదగాలని, విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు



నవతెలంగాణ-లోకేశ్వరం

మండలంలోని సేవాలాల్‌తండ, లక్ష్మినగర్ తండ గ్రామంలో యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో భాగంగా సుమారు 50 మంది యువతీ, యువకులకు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమ సుధీర్‌రెడ్డి, ముధోల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్ షఫీ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ష ప్రసాద్, సేవాలాల్‌తండ కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు సాయినాథ్, లక్ష్మినగర్ తండ అధ్యక్షులు బాలు, వెంకటేష్, రాహుల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

యాచకుని పట్ల ఆత్మీయత

- ఉదారత చాటిన పెసా చట్టం సభ్యులు

నవతెలంగాణ-నార్నూర్

యాచకుని పట్ల పేసా చట్టం సభ్యులు ఆత్మీయతను చాటారు. మండల కేంద్రంలో కొన్ని రోజులుగా ఓ యాచకుడు మాసిన బట్టలు వేసుకుని, పెరిగిన వెంట్రుకలు, గడ్డంతో భిక్షం అడుగుతూ తిరుగుతున్నాడు. ఆయనను గమనించిన పేసా చట్టం కోఆర్డినేటర్ రాథోడ్ సికిందర్ గురువారం యాచకున్ని చేరదీసి తన ఆత్మీయతను చాటుకున్నారు. అంద వికారంగా కనిపిస్తున్న అతనికి స్వయంగా కటింగ్ గడ్డం తీసి స్నానం చేయించారు. కొత్త బట్టల జతను కొనిచ్చారు. ఎంత మంది ఆత్మీయులు ఉన్నప్పటికీ ఏకాకీల తిరుతున్న యాచకుడికి కడుపు నిండా భోజనం తినిపించి, తన ఉదారతను చాటుకున్నారు. దీనితో గ్రామస్తులు పలువురు ఆయనను అభినందించారు. ప్రతి ఒక్కరూ మానవత్వం కలిగి ఉండాలని యువత సేవా చేయుటకు సేవభావంతో ముందుకు రావాలన్నారు. ఆయన వెంట విశాల్, రామ్ నివాస్, గజ్జు, గొల్లపల్లి రవి, వీర్ సింగ్, సురేష్, పేసా చట్టం సభ్యులు ఉన్నారు.